# తుంగభద్రనది పుష్కర ప్రాశస్త్యము

(స్నానము, పూజ, అర్ఘ్యము, పిండప్రదాన సహితము)

(20-11-2020 శుక్రవారం నుండి 01-12-2020 మంగళవారం వరకు)

శ్రీ శార్వరి నామ సంవత్సర కార్తీక మాస శుద్ధ షష్ఠి శుక్రవారము నుండి
కార్తీక మాస బహుళ పాడ్యమి మంగళవారము వరకు

రచన సమీకరణ : స్వయంపాకుల యలమందల కోటేశ్వర శర్మ M.A(Eng.) B.Ed.
రాష్ట్ర అధ్యక్షులు : శ్రీ సనాతన ధార్మిక సంఘము (ఆం.ప్ర.)



ప్రకాశకులు :
శ్రీ సనాతన ధార్మిక సంఘము, ఆంధ్రప్రదేశ్ (అమూల్యము)
స్థాపితము, 1939

# తుంగభద్రనదీ పుష్కర ప్రాశస్త్యము

(స్నానము, పూజ, అర్ఘ్యము, పిండప్రదాన సహితము)

**శ్రీ శార్వరి నామ సంవత్సర కార్తీక మాస శుద్ధ షష్ఠి శుక్రవారము**

**20-11-2020 నుండి 01-12-2020**

**కార్తీక మాస బహుళ పాడ్యమి మంగళవారము వరకు**


రచన - సమీకరణ

పురాణ విద్వాన్ వాస్తు జ్యోతిష పండితులు

**స్వయంపాకుల యలమందల కోటేశ్వర వర్మ** M.A.(Eng.), B.Ed. ఒంగోలు

రాష్ట్ర అధ్యక్షులు : శ్రీ సనాతన ధార్మిక సంఘము ఆం.ప్ర.

అధ్యక్షులు : శ్రీ శంకర విద్యాలయము వేద పాఠశాల, వెదుళ్ళపల్లి, బాపట్ల (మం.) గుంటూరు జిల్లా.

అనువంశీక ధర్మకర్త శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి దేవస్థానము, వేంకటాచలంపల్లె. దర్శి (మం.)

విశ్రాంత ఉద్యోగి ప్రభుత్వ నీటి పారుదల శాఖ (ప్రాజెక్ట్స్) ఫోన్ : 9676349619





**ప్రకాశకులు : శ్రీ సనాతన ధార్మిక సంఘము, ఆంధ్రప్రదేశ్**

స్థాపితము 1939 అమూల్యము

# శ్రీ తుంగభద్రనది పుష్కర ప్రాశస్త్యము

(స్నానము, పూజ, అర్ఘ్యము, పిండప్రదాన తర్పణ సహితము)

వెల : అమూల్యము

ముద్రణ : **2020** తుంగభద్ర నది పుష్కరాలు

రచన సమీకరణ

*పురాణ విద్వాన్ - ఉపన్యాసకేసరి వాస్తుజ్యోతిష పండితులు*

స్వయంపాకుల యలమందల కోటేశ్వర శర్మ

అధ్యక్షులు : రాష్ట్ర సనాతన ధార్మిక సంఘము ఆం.ప్ర.

అధ్యక్షులు : శ్రీ శంకర విద్యాలయము (వేద పాఠశాల), వెదుళ్ళపల్లి, బాపట్ల.

విశ్రాంత ఉద్యోగి ప్రభుత్వ నీటి పారుదల శాఖ (ప్రాజెక్ట్) ఫోన్ : **9676349619**


ప్రకాశకులు :


**శ్రీ సనాతన ధార్మిక సంఘము, ఆంధ్రప్రదేశ్** (అమూల్యము)

స్థాపితము, **1939**

# విషయ పట్టిక


| | | |
|---|---|---|
| 1. | శ్రీ తుంగభద్రనదీ పుష్కరప్రాశస్త్యము | 13 |
| 2. | శ్రీ తుంగభద్ర నదీ ఆవిర్భావము - పరీవాహక ప్రదేశముల విశ్లేషణ | 19 |
| 3. | శ్రీ తుంగభద్ర నదీ పుష్కర స్నానఫలము & సంకల్పము | 31 |
| 4. | శ్రీ తుంగభద్ర నదీ పుష్కర పూజావిధానము (శ్రీసూక్తవిధానముగా) | 37 |
| 5. | శ్రీబృహస్పతి పూజ (పురుషసూక్తవిధానము) | 48 |
| 6. | తర్పణమునకు, పిండ ప్రదానమునకు వస్తువుల పట్టిక | 57 |
| 7. | ధర్మపిండ శ్లోకములు పిండప్రదానము - తర్పణము | 58 |
| 8. | పిండప్రదాన క్రమపద్ధతి | 62 |
| 9. | వరుసగా (12 రోజులు) ప్రతిరోజు చేయవలశిన దానములు (దశ, షోడశ దాన శ్లోకములు) | 63 |
| 10. | (12 రోజులు) ప్రతిరోజు చేసిన దాన, మహిమ కధ | 71 |
| 11. | కొన్ని సంభాషణ వాక్యములు తెలుగు - కన్నడము - తమిళము - మరాఠి - హింందీ | 82 |
| 12. | కొన్ని చిన్న పదములు తెలుగు - కన్నడము - తమిళము - మరాఠి - హింందీ | 87 |
| 13. | సనాతన ధార్మిక సంఘ ప్రచారములు | 91 |
| 14. | 18 సంవత్సరముల నుండి సంఘము వారు నిర్వహించిన కార్యక్రమములు | 92 |
| 15. | రచయిత కుటుంబ పరిచయము | 94 |




తుంగభద్ర ప్రవహించే
పరివాహక ప్రాంతము

# శ్రీ సనాతన ధార్మిక సంఘము - రాష్ట్ర పాలకవర్గము
## పురాణవిద్వాన్ - వాస్తు జ్యోతిష పండితులు - ఉపన్యాస కేసరి

**అధ్యక్షులు** : **శ్రీ స్వయంపాకుల యలమందల కోటేశ్వరశర్మ** M.A.(Eng.)B.Ed
విశ్రాన్త ప్రభుత్వ ఉద్యోగి, నీటిపారుదలశాఖ ఫోన్ : **9676349619**
అనువంశీక ధర్మకర్త : శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి దేవస్థానము, వేంకటాచలం
అధ్యక్షులు : శ్రీ శంకర విద్యాలయము వేద పాఠశాల, వెదుళ్ళపల్లి, బాపట్ల మం.

**ఉపాధ్యక్షులు** : **శ్రీ కంచిభొట్ల వేంకటసుబ్బయ్య**
విశ్రాన్త ప్రభుత్వ పరిశ్రమల అధికారి

**కార్యదర్శులు** : **శ్రీ వెల్లంకి శేషాచల శ్రీనివాసశర్మ**
యం.ఏ విశ్రాన్త ఇంగ్లీషు లెక్చరర్
**శ్రీ భారతుల వేంకట శ్రీనివాసశాస్త్రి,** M.Sc. M.A. (English),
ప్రభుత్వ నీటిపారుదలశాఖ

**కోశాధికారి** : **శ్రీ బ్రహ్మజోశ్యుల క్రిష్ణకిశోర్ శర్మ**
జ్యేష్ఠ సహాయక్, ప్రభుత్వ నీటిపారుదల (శాఖ ప్రాజెక్ట్)

**కార్యవర్గసభ్యులు** : **శ్రీ గోలి సుబ్రహ్మణ్య శర్మ,** వేదస్మారపండితులు, టి.టి.డి., తిరుమల
**శ్రీ స్వయంపాకుల భరద్వాజ శర్మ,** వైదికవృత్తి
**శ్రీ జిల్లెళ్ళమూడి వేంకట నాగేశ్వరరావు**
విశ్రాన్త నీటిపారుదల శాఖ ఇంజనీర్
**శ్రీ కూరపాటి ఆంజనేయావధాని**
వేద పండితులు, ప్రభుత్వదేవాదాయశాఖ
**శ్రీ అమరవాది మహాదేవసోమయాజులు**
బుక్ డిపో, సంఘసేవక్

## సంఘ ఆశయములు

1. యోగ్యులయిన వారందరిచే సంధ్యావందన మాచరింపజేయుట.
2. విధిగా యజ్ఞోపవీత ధారణ - లాంఛనముగా శిఖ ధరింపచేయుట.
3. హిందూ ధర్మములను తెలియబరచు "హిందూమత" గ్రంధమును సగము ధరకే ఇచ్చి, శిక్షణ తరగతులు నిర్వహించి, పరీక్షలు నిర్వహించుట మరియు వివిధ వేద పాఠశాలల విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ధృవపత్రములు (ప్రశంసా) ఇచ్చుట.
4. పర్వదినములందు, పైతృక దినములందు పితృతర్పణములనాచరింపచేయుట.
5. మానవులందరూ విధిగా ధర్మము ఆచరించుటకు తగు ప్రచార కృషిసల్పుట.

श्री श्री जगद्गुरु शङ्कराचार्य महासंस्थानम्,
दक्षिणाम्नाय श्रीशारदापीठम्, शृङ्गेरी
Sri Sri Jagadguru Shankaracharya Mahasamsthanam
Dakshinamnaya Sri Sharada Peetham, Sringeri - 577 139.

Ref: G-6/4663

Date:

శృంగేరి

21-9-2020

శ్రీస్వయంపాకుల యలమందల కోటేశ్వరశర్మగారికి నమస్కారములు,

మీరు రచించి పంపిన 'తుంగభద్రానదీ పుష్కర ప్రాశస్త్యము' అను గ్రంథమును శ్రీచరణులవలోకించినారు.

శ్రీవారి నారాయణ స్మరణపూర్వకాశీర్వాదములను మీకు తెలుపుతున్నాను.

Encl: Book

ఇట్లు
T. Dakshinamurthi

Phone: 08265 - 250123 / 250192 • Fax: 08265 - 250792
E-mail: info@sringerisharadapeetham.org • www.sringerisharadapeetham.org




ॐ

HIS HOLINESS JAGADGURU

**SRI SIDDHESWARANANDA BHARATHI SWAMI**

SRI SIDDHESWARI PEETADHIPATHI

SRI SIDDHESWARI PEETAM, MOUNASWAMY MUTT,

DATTATREYA ASHRAMAM, COURTALLAM-627 802, TENKASI (VIA),

THIRUNELVELI (DIST), Ph: 04633-222707, Web: www.siddheswari.org

With Narayanasmritis


Date: 28-08-2020

శ్రీ శార్వరి భాద్రప్రద శుద్ధ దశమి

భృగువాసరము

# ఆశీర్వాదశ్రీముఖము

బ్రహ్మశ్రీ స్వయంపాకుల కోటేశ్వర శర్మగారు పండితులు సౌజన్య గుణమండితులు. వారింతకుముందు చాలా గ్రంథములు రచించినారు. శాస్త్ర విషయములను గురించి ఎన్నో ప్రసంగములు చేసినారు. అటువంటి విబుధవర్యులు శ్రీ తుంగభద్రనదీ పుష్కర ప్రాశస్త్యమును గూర్చి మంచి విశేషములతో పుస్తకమును కూర్చుట ముదావహము. ఆస్తికులకు, భక్తులకు ఇది అత్యంతప్రయోజన కరమైనది. ఇటువంటి సత్కృతులను మరిన్ని నిర్మించి శర్మగారు యశోధన విరాజితులగుదురు గాక !

పరమేశ్వరి వారికి శుభములను ప్రసాదించును గాక !

నారాయణస్మృతిః

సిద్ధేశ్వరానంద భారతీస్వామి



శ్రీ గురుదేవ దత్తాత్రేయ స్వామినే నమః

శ్రీశ్రీశ్రీ స్వామి విఠలానంద సరస్వతీ మహారాజాయ నమః

## శ్రీశ్రీశ్రీ దత్తాత్రేయ మహాసంస్థాన పీఠము శ్రీపాదశ్రీవల్ల భాపురము
## మహబూబ్‌నగర్ జిల్లా.

"శ్రీ తుంగభద్రనదీ పుష్కరా ప్రాశస్త్యము" అనుగ్రంథములోని విషయములు, ఆస్తికులకు, పుష్కరస్నాన యాత్రికులకు మరియు భక్తులకు చాలా ఉపయోగముగా యుండును. ప్రత్యేకముగా కన్నడ - తమిళ, మరాఠి - హింది భాషలోని సంభాషణవాక్యములు దైవసంబంధ నిత్యావసర వస్తువులు తెలుగులో ముద్రించుట ఆంధ్ర, తెలంగాణ యాత్రికులకు చాలా ఉపయోగకరము.

రాబోయే కాలములో శ్రీ సనాతన ధర్మ, సంస్కృతీ వైభవాన్ని తెలిపే మరిన్ని గ్రంథములు తెలుగుజాతికి శ్రీ స్వయంపాకుల యలమందల కోటేశ్వర శర్మ గారి ద్వారా వెలువడాలి.

శ్రీ దత్తాత్రేయ స్వామి వారి పరిపూర్ణ అనుగ్రహము వీరికి ప్రాప్తించుగాక.

**ఇతి నారాయణ స్మృతయః**

**శ్రీశ్రీశ్రీ రామప్రసన్నానంద సరస్వతీ స్వామి వారు**

**దత్త పీఠాధిపతి శ్రీపాదశ్రీవల్ల భాపురము**

**27-08-2020**
**శ్రీ శార్వరి భాద్రప్రద శుద్ధ నవమి**
**బృహస్పతివాసరము.**



# శ్రీశ్రీశ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థానం


Office : 42/372-4, Bhagyanagar Colony, Kadapa - 516 002   Ph : 08562 245201

Office : 1-10-176/B, Beside Varun Motors, Begumpet, Hyderabad. 500016 (T.S)

Phone : 040-27766992 / 3   E-mail : sripushpagirimbttoffice@gmail.com




శ్రీ విద్యా శంకర భారతీ మహాస్వామి

**శ్రీ శారదా చంద్రమౌళీశ్వరాభ్యాం నమః**

శ్రీ స్వయంపాకుల యలమందల కోటేశ్వర శర్మ గారికి శ్రీ జగద్గురు పుష్పగిరి పీఠాధీశ్వరులు శ్రీమదభినవోద్దండ విద్యా శంకర భారతీ స్వామివారి శుభాశీస్సులు.

సనాతన భారతీయ సంప్రదాయములో నదులకు ప్రత్యేక స్థానం ఉన్నది. శృతి స్మృతి పురాణాలలో వీటియొక్క ప్రాశస్త్యము చక్కగా వర్ణింపబడినది.అందులో పంచాగంగలుగా వర్ణించే నదులలో తుంగభద్రా నది రెండవది, అతి పవిత్రమైనది. పశ్చిమ కనుమలలో పుట్టి జీవనది గా కృష్ణమ్మకు ఉపనదిగా ప్రవహిస్తూ కొన్ని వందల ఎకరాల భూమిని సస్యశ్యామలం చేస్తూ ఎన్నో పవిత్ర క్షేత్రాలను కలుపుతూ ప్రవహిస్తున్న దక్షిణ భారతం లోని ప్రముఖ నదులలో ముఖ్యమైనది తుంగభద్ర. దేవ గురువైన బృహస్పతి మకర రాశిలో ప్రవేశించడంతో శ్రీ తుంగభద్రా నదీ పుష్కరములు ప్రారంభమవుతాయి. పుష్కర సమయములో నదీ స్నానమ్, పూజ, దానం మరియు పితృ యజ్ఞం విశేష ఫలితాలను కలుగజేస్తాయి.

మీరు సంకల్పించిన శ్రీ తుంగభద్రా నదీ పుష్కర ప్రాశస్త్యము అను గ్రంథ రచన తద్వారా మీరు ఆస్తిక లోకానికి స్నాన సంకల్పాది పూజ విధాన, పితృ యజ్ఞ సహితంగా సంపూర్ణ పుష్కర ఫలితాన్ని మీరు అందించడం చాల హర్షణీయం.

సనాతన ధార్మిక సంఘం తరపున మీరు చేస్తున్నటువంటి ఎన్నో ధార్మిక కార్యక్రమములు విని శ్రీ స్వామివారు చాలా సంతోషించారు. ఇటువంటి ఎన్నో ధార్మిక కార్యక్రమాలు తమరి ద్వారా, సనాతన ధార్మిక సంఘం ద్వారా ఇతోధికంగా జరగాలని, ఆ శక్తి తమకు శ్రీ శారదా చంద్రమౌళీశ్వరులు ప్రసాదించాలని నారాయణ స్మరణ పూర్వక శుభాశీస్సులు అందచేశారు.

ఇతి నారాయణ స్మృతయః

శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థానం .

క్షేత్రం :భాగ్యనగరం.

తిథి :05-10-2020.

ಶ್ರೀಮತ್ಪರಮಹಂಸಪರಿವ್ರಾಜಕಾಚಾರ್ಯ ಪದವಾಕ್ಯಪ್ರಮಾಣಪಾರಾವಾರಪಾರಂಗತ
ಸರ್ವತಂತ್ರಸ್ವತಂತ್ರ ಶ್ರೀಮದ್ವೈಷ್ಣವಸಿದ್ಧಾಂತಪ್ರತಿಷ್ಠಾಪನಾಚಾರ್ಯ
ಶ್ರೀಮನ್ಮೂಲರಘುಪತಿವೇದವ್ಯಾಸದೇವರ ದಿವ್ಯಶ್ರೀಪಾದಪದ್ಮಾರಾಧಕ
ಜಗದ್ಗುರು ಶ್ರೀಮನ್ಮಧ್ವಾಚಾರ್ಯಮೂಲಮಹಾಸಂಸ್ಥಾನಾಧೀಶ್ವರರಾದ
ಶ್ರೀರಾಘವೇಂದ್ರಸ್ವಾಮಿಗಳವರ ಮಠದ ವೇದಾಂತಸಾಮ್ರಾಜ್ಯದಿಗ್ವಿಜಯವಿದ್ಯಾಸಿಂಹಾಸನಾಧೀಶ್ವರರಾದ
ಶ್ರೀಮತ್ಸುಜಯೀಂದ್ರತೀರ್ಥ ಶ್ರೀಪಾದಂಗಳವರ ಕರಕಮಲಸಂಜಾತರಾದ
ಶ್ರೀಮತ್ಸುಯತೀಂದ್ರತೀರ್ಥ ಶ್ರೀಪಾದಂಗಳವರ ವರಕುಮಾರರಾದ

# 1008 ಶ್ರೀ ಶ್ರೀಮತ್ಸುಬುಧೇಂದ್ರತೀರ್ಥಶ್ರೀಪಾದಂಗಳವರ

## ಅನುಗ್ರಹಸಂದೇಶ

**శ్రీ శార్వరినామ సంవత్సరము అధిక ఆశ్వయుజ బహుళ ఏకాదశి తేది 13.10.2020**

'గంగా స్నానం తుంగాపానం' అని ప్రసిద్ధిపొందినది తుంగభద్రా నది. కావేరి, తుంగభద్ర, కృష్ణా, గోదావరి, గంగా నదులు 'పంచ గంగా' అని ప్రసిద్ధిపొందినవి. తుంగభద్రానది తీరంలో అనేక దేవాలయాలు, మన శ్రీమఠపు పూర్వీకుల మూల బృందావనములు వెలసి ఉన్నవి. అట్టి ప్రసిద్ధిగాంచిన తుంగభద్రానదికి వచ్చే నవంబరు ఇరవై నుండి పుష్కరాలు వస్తున్నాయి.

పుష్కరము అనగా (బృహస్పతి) గురుగ్రహము ఒక్కొక్క రాశిలో ప్రవేశించినప్పుడు, ఒక్కొక్క నదికి విశేషంగా గంగా సన్నిధానము ఏర్పడునని శాస్త్రంలో చెప్పబడినది. ప్రస్తుతము మకర రాశి యందు (బృహస్పతి) గురువు ప్రవేశించినప్పుడు తుంగభద్రానదికి పుష్కరాలు ఏర్పడును. అప్పుడు తుంగభద్రానది యందు స్నానదానములు, పితృకార్యములు, మొదలగు సత్కార్యములను చేయడం వలన మహత్తరమైన పుణ్యము కల్గునని శాస్త్రములో చెప్పబడినది.

అట్టి తుంగభద్ర పుష్కరాలను గురించి పరిచయాత్మకమైన ఒక మంచి గ్రంథమును విద్వాంసులైన [illegible] కేశవాచార్యగారు రచించియున్నారు. ఇందులో తుంగభద్రానది యొక్క ఆవిర్భావము, పుష్కర పరిచయము, పూజా, శ్రాద్ధప్రక్రియ మొదలగు విశేషములను తెలియపరిచినారు.

తుంగభద్రానది పుష్కరసమయమున అత్యంత ఉపయుక్తమైన ఈ కృతిని రచించి, ప్రచురించుచున్న కేశవాచార్యగారికి, మరెన్నో గ్రంథాలను రచించే సామర్థ్యమును అనుగ్రహించవలెనని, అదే విధముగా ఈ గ్రంథాన్ని స్వీకరించి అందులో సూచించిన విధముగా తుంగభద్ర పుష్కరాలను ఆచరించు భక్తులందరికీ సకల సౌభాగ్యములను సమకూర్చుగాక అని అస్మద్గుర్వంతర్గత [illegible] భారతీరమణముఖ్యప్రాణాంతర్గత శ్రీమన్మూలరఘుపతి వేదవ్యాసదేవుని యందు ప్రార్థించెదము.

అని మంత్రాలయము మఠమునుండి రాసిన్న అనుగ్రహ సందేశము

ಇತಿ ನಾರಾಯಣ ಸ್ಮರಣೆಗಳು.

# శ్రీ సనాతన ధార్మిక సంఘ పాలక వర్గము వారి సంక్షిప్త నివేదిక

శ్రీ సనాతన ధార్మిక సంఘము (ఆం.ప్ర.) 1939వ సంవత్సరములో గుంటూరు జిల్లా, సత్తెనపల్లి (మండలము) దగ్గర గల చౌటపాపాయపాలెము గురుకుల ఆశ్రమమందు "ఓంకార మందిరములో" ఆనాటి శ్రీ శారదాపీఠము శృంగేరి పీఠాధిపతులు, ఆనాటి కంచికామకోటి పీఠాధిపతులు – నాటి పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిపతులు మరియు గన్నవరము భువనేశ్వరీ పీఠాధిపాతులు వారి అనుగ్రహ ఆశీస్సులతో శ్రీ సనిధానం లక్ష్మీనారాయణ మూర్తి శర్మ అవధానిగారు వ్యవస్థాపక అధ్యక్షులుగా ప్రారంభించబడినది. ప్రస్తుతము 81వ సంవత్సరములు పూర్తి అయినది.

నాటి నుండి గొప్ప పండితులు కార్యదర్శులుగా పనిచేసినారు. ప్రారంభము నాటికి వేదవిద్య కేవలము గురుకుల ఆశ్రమములో అచ్చటచ్చట యుండెడివి. ప్రతి సంవత్సరము నాటి వేదము చదువుచున్న విద్యార్థులకు పరీక్షలు జరిపి సత్సంగ గోష్ఠి నిర్వహించెడివారు. ఇటీవల కాలములో వేదపాఠశాలలు చాలా ప్రదేశములలో నెలకొల్పి వేదవిద్యను వ్యాప్తిచేయుట, టి.టి.డి. వారి ఆధ్వర్యములో వేదపాఠశాలలను నెలకొల్పి, వేదవిద్యను ప్రోత్సహించుచున్నారు. అందువలన సనాతన ధార్మిక సంఘ కార్యక్రమ వ్యాప్తి నామమాత్రమయినది.

ప్రస్తుతము సనాతన ధార్మిక సంఘము ప్రతిసంవత్సరము వివిధ ప్రదేశములలో ఉగాది పంచాంగ శ్రవణము, శ్రీరామనవమి, శ్రీ జగద్గురు ఆదిశంకారాచార్యస్వామి వారి జయన్తి, కార్తిక మాఘ మాస మహాత్మ్యముల గురించి నెలరోజులు ప్రవచనములు, ప్రతి నదుల పుష్కరప్రాశస్త్యము – గ్రంథ ముద్రణ, ఉచితముగా ఆయా పుష్కర నదీతీర పరివాహక ప్రాంతములందు పంచుతూ, సనాతన ధర్మాచరణ ఆవశ్యకత గురించి ప్రవచనములతో ప్రచారము చేయుట – అనావృష్టి సమయాలందు 'విరాటపర్వ పారాయణము'లు శ్రీరామాయణ ప్రవచనములు మొదలగు కార్యక్రమములతో బాటు సంధ్యావందన పుస్తకములు 2 పర్యాయములు ముద్రించి, సంధ్యావందనము నేర్పుతు ఉచితముగా పుస్తకములు పంచుచున్నాము.

## శ్రీ తుంగభద్రనది పుష్కర ప్రాశస్త్య గ్రంథముద్రణకు ఆర్థిక సహాయ - సహకారములందించిన వదాన్యులు

1. శ్రీ నారాయణ స్వామి నగేష్ గారు,
సూపరింటెండిగ్ ఇంజనీరు కన్‌స్ట్రక్షన్ సర్కిల్ – ఒంగోలు (వెలిగొండ ప్రాజెక్ట్)
ధర్మపత్ని శ్రీమతి లక్ష్మీదేవి
కుమారుడు శ్రీ జగదీష్ గారు ధర్మపత్ని శ్రీమతి యష్వన్దిని
కుమార్తె ల॥సౌ॥ పద్మిని (శ్రీ యన్. నగేష్ గారి కుమార్తె)
2. కీ॥శే॥ వాడ్రేవు శ్రీరామమూర్తి గారి జ్ఞాపకార్థము
ధర్మపత్ని శ్రీమతి కామేశ్వరి గారు
3. స్వయంపాకుల భరద్వాజ శర్మ
ధర్మపత్ని శ్రీమతి లక్ష్మి సత్యజ్యోతిర్మయి గారు
కుమారుడు వేంకటనారాయణప్ప సుబ్రహ్మణ్య సామి

శ్రీ బెజగం బాలసుబ్రహ్మణ్య శర్మ గారు శ్రద్ధతో ఈ సంవత్సరము కరోనా సంక్షోభ సమయములో, మేము పంపిన విషయములను వి.యస్.గ్రాఫిక్స్ బి.వి.రమణ గారితో డి.టి.పి. చేయించి అందముగా తన సంస్థ లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ ద్వారా సకాలములో ముద్రించి ఇచ్చినందుకు శ్రీ శర్మగారికి, శ్రీ రమణగారికి కృతజ్ఞతలు తెల్పుకొనుచున్నాము.

# తుంగభద్రనదీ పుష్కరప్రాశస్త్యము

వరాహావతారములో శ్రీ మహావిష్ణు హిరణ్యాక్షుడను రాక్షసుని సంహరించిన తర్వాత, కలియుగమున, శ్రీ వరాహస్వామి "తుంగ" అను యడమకోర, "భద్ర" అనుకుడి కోర భూమిపై విభిన్నప్రదేశములందు పడగా, ఆ ప్రదేశములందు జలము పెల్లుబికి ప్రవహించి నదీరూపములో ప్రవహించి, రెండు నదీ రూపములు సంగమించి "తుంగభద్ర" అను పేరుతో ప్రసిద్ధినొందినది. వరాహస్వామి అనగా విష్ణుమూర్తి అని అర్ధము. శ్రీ వరాహస్వామి నుండి ఆవిర్భవించినది కాన వరాహపర్వత శ్రేణులు నుండి జన్మించినది అని అర్ధము. శ్రీ మహావిష్ణువు (దంతముల) కోరల నుండి స్రవించిన మధుర ద్రవము శ్రీ మహా విష్ణుమూర్తి పాడొద్భవి అయిన గంగకు మూలము అయినది. గాన జన్మస్థలము "గంగమూల" ప్రదేశము అయినది.

"తుంగా పానము - గంగా స్నానము" అను గీతము ప్రకారము గంగయందు స్నానము చేసిన పాపములు నశించినట్లు తుంగ భద్రనదీజలము త్రాగిన అమృతత్వ స్థితికలుగును.

"జయజననీ గంగానదీ తుల్య తుంగోత్తరంగావలీ శోభి తుంగా ధునీతీర సంరాజి శృంగాద్రి వాసైకలోలే". పుష్కరము అనగా "తీర్థౌషధి విశేషయోః పుష్కరః" జలము మహిమతో గూడిన కాలమును పుష్కర కాలము అందురు. మహిమతో (పుష్కర కాలమునందు) గూడిన జలముతో స్నానము, దానము, శ్రాద్ధము, తర్పణములు చేసిన అక్షయఫలము లభించును.

పుష్కరాలు వచ్చే 12 నదులలో తుంగభద్ర 10వ నది. తుంగభద్ర నది గురించి, మత్స్య, అగ్ని, భాగవత పురాణ శ్రీ మద్రామాయణము నందు ప్రస్తావించబడినది. "తుంగ" యనగా ఉచ్ఛ లేదా యెత్తుయని, "భద్ర" అనగా నిశ్చలము - క్షేమము అని అర్ధము. తుంగానది అనే రంధ్రములు కల్గిన రాళ్ళతో యుంటుంది. పూర్వము పరశురామస్వామి తన ఆయుధమగు గండ్రగొడ్డలి, పదునును పరీక్షించుటకై ఆ రాళ్ళను కొట్టినందున, రంధ్రములు ఏర్పడినవి అను కథ ప్రచారములో యున్నది.

## ══ పుష్కరములు ══

" తీర్థౌషది విశేషయ్ణో " పుష్కరంః - జలము మహిమతో గూడిన సమయము "పుష్కరకాలము". ఆకాలములో చేయు పుణ్యకార్యములకు ఉత్తమఫలము కల్గును." తీర్థంపరం కిం? " " స్వమనోవి శుద్ధిం " తీర్థమనగా " మనస్సు యందుగల చెడు ఆలోచనలు నశింపయును. తుంగభద్ర నదీ పుష్కరము. బృహస్పతి మేషాది రాశులలో ఒక్కొక్కరాశిలో సంవత్సర కాలముండును - ఆరాశిని బట్టి ఒక్కొక్కనదికి మహిమ ఏర్పడును. శ్రీ శార్వరి నామ సంవత్సర కార్తీక మాస శుద్ధ షష్ఠి శుక్రవారము 20-11-2020 నుండి బృహస్పతి (పరమేశ్వరుని అష్టమూర్తులలో ఒకటగు జలమూర్తి పుష్కరుడు) పుష్కరునితో కూడి మకరరాశిలో ప్రవేశించుట వలన తుంగభద్రనదీ పుష్కర ప్రారంభము అగును.

శ్లో॥ శ్రీవరాహదంతసంభూతీ, తుంగభద్రే మహానదీ
విష్ణుప్రియే నమస్తుభ్యం, పంపాదేవస్య వల్లభే
సర్వపాపహరీదేవీం, భక్తాభీష్టప్రదాయి నీ
మకరగతే దేవగురై - తుంగభద్రేనమోస్తుతే ॥

## పరమేశ్వరుని యొక్క అష్టమూర్తిస్వరూపము

(8) : భూమి - జలము - అగ్ని - వాయు.

ఆకాశము జీవాత్మ (యజమాని) - సూర్య - చంద్రులు

1) ఓం శర్వాయనమ్మః (క్షితి మూర్తయేనమః) భూమి
2) ఓం భవాయనమ్మః (జలమూర్తయేనమః) జలము
3) ఓం రుద్రాయనమ్మః (అగ్నిమూర్తయేనమః)
4) ఓం ఉగ్రాయనమ్మః (వాయుమూర్తయేనమః)
5) ఓం భీమాయనమ్మః (ఆకాశమూర్తయేనమః)
6) ఓం పశుపతయేనమ్మః (యజమానమూర్తయేనమః) జీవాత్మ
7) ఓం ఈశానాయనమ్మః (సూర్యమూర్తయేనమః)
8) ఓం మహాదేవాయనమ్మః (సోమమూర్తయేనమః)

**ఋణత్రయము :** మానవులందరూ శాస్త్ర ప్రకారము మూడు ఋణములు విధిగా తీర్చవలెనని సనాతన ధర్మ శాసనము. ప్రతిమానవునికి దారేషణ - పుత్రేషణ - ధనేషణ అను ఈషణత్రయమువలె 1) దేవ ఋణము 2) ఋషిఋణము. 3) పితృఋణము తీర్చుకొనుట మనవిధి.

***1) దేవఋణము :*** మానవులుండుటకు యునికి, ప్రాణులకు అవసరమగు నీరు ఉష్ణము (అగ్ని), గాలి, మంచి వాతావరణము కలిగించు ప్రకృతి శక్తులకు "అతీతమగు శక్తియే దైవము" మనము గోరకయే యీసదుపాయములు కల్గించు దైవమును ఆరాధించుటను దేవఋణము అందురు.

*కింస్విదావ పతాం శ్రేష్టం? వర్షమావపతాం శ్రేష్టము*

**భావము :** దేవతలను పూజంచిన సకాలములో వర్షములు కురియును.

***2) ఋషిఋణము :*** మానవులదరూ ఋషి సంప్రదాయములోని వారే గాన ప్రతి వారికి ఒక ఋషిపేరుతో గోత్రముండును. ఋషిపేరు గోత్రముగా లేని వారు, (అనగా కాలక్రమములో ఆగోత్రము విస్మరింపబడుటయే కారణము). ప్రయత్నించి వంశవృక్షముతయారు చేసుకొన్న, తరువాయి తరముల వారికి అవగాహన యుండగలదు. స్మృతులు - పురాణములు, కల్పములు - ఇతిహాసాదులు ద్వారా మానవులు ఆచరించ వలశిన ధర్మములను శాసించిన వారే ఋషులు - వారి ఋణము తీర్చుకొనుటకు నిత్యము వారి పేర్లతో అర్ఘ్యము వదలవలయును (దోసిలితో నీరువదలుట) గోత్రము తెలియని వారు కాశ్యపన గోత్రము అని చెప్పుకొనుట సంప్రదాయ ఆచరణలో గలదు.

***3) పితృఋణము :*** మానవ జన్మకు కారకులగు తల్లిదండ్రులు చనిపోయిన రోజు జరుపు సమారాధనే " శ్రాద్ధము " శ్రాద్ధములలో కొన్ని బేధములుండవచ్చును ఈ శ్రాద్ధము వలన చనిపోయిన తల్లిదండ్రులు, తాత ముత్తాతలు ఏరూపములో ఎచటయున్నను వారికి శాంతికల్గును.

ప్రమాణము : కింస్విన్నిన పతాంవరం? భీజంనినపతాంవరం.

భావము : శ్రాద్ధ మొనరించినవారికి మంచి సంతానము - ధాన్యము కలుగును. పితృలోకము చంద్రలోకమునకు పైభాగమునకలదు (సిద్ధాంతశిరోమణి) వర్షే వర్షే

మృతతిథౌ[శ్రాద్ధం కుర్యాత్ (బోధాయనీయము పితృమేధము). పవి[త్ర పుష్కర సమయములలో తీర్థవిధి, పిండ[ప్రదానము పితృతర్పణము ఒనర్చిన, మనకు, మనసంతతికి సుఖశాంతులు కల్గును అని వేదములలో, గరుడపురాణము, యాజ్ఞవల్క్యస్మృతి, అగ్ని, కూర్మ – పురాణములు, మనుస్మృతి మొదలగునవి బోధించుచున్నవి. " సంతానము లేనివారు, సంతానాభిలాష యున్న యడల" తానొనరించు [శ్రాద్ధము అయినపిదప మూడు పిండములలో మధ్య పిండమును (పితామహ) [ప్రసాదముగా తీసుకొనమని తన భార్యకు యివ్వవలయును ఇచ్చునపుడు "ఆదత్త పితరో గర్భమత్రసంతాన వర్ధనమ్" అనిస్మరించి ఇవ్వవలయును. (హేమాద్రి[ప్రాయశ్చిత్త ఖండము) "పితరోమనోజవస" పితరులు మనోవేగముతో వచ్చి కర్త అభిలాషణలు తీర్చును. పితృదేవతల ఆరాధనలో చనిపోయిన వారికి సమర్పించే ఆహారము (పిండములు) చనిపోయినవారు దేవతలుగా పుట్టిన అమృతరూపములోను, రాక్షసులుగా పుట్టిన ఆహారముగాను, పశువులుగా జన్మిస్తే గడ్డిరూపములోను పాముల వలె పాకెడు జంతువులుగా జన్మిస్తే వాయురూపము గాను, యక్షులైతే నీరు రూపములోను, [గద్ధ పక్షులుగా జన్మిస్తే మాంసరూపములోను మనిషిగా జన్మిస్తే అన్నము, నీరు రూపములోను, చనిపోయినవారికి చెందును. (మత్స్య పురాణము)

***శ్లోకము–నారద :*** భగవన్ దేవ దేవేశ, సర్వజ్ఞకరుణాకర

త్వత్తః [శుతమశేషం హి తుంగభద్రా మహాత్మ్యముత్తమం కధం–
[వత విధిః కార్యా–మకరరాశియుక్తే బృహస్పతౌ
కః పుష్కరః – తీర్థరాజ్ఞ కథంజాతః కథంపాపనోదకః –
ఏతత్సర్వమశేషేణవక్తు మర్హసి సాం[ప్రతం

***భావము :*** నారద మహర్షి తన తం[డియగు [బహ్మగారి ద్వారా తుంగభద్ర మహిమను విని, మరల తం[డిగారిని పుష్కరమనగా ఎవరు? పుష్కరుడు తీర్థరాజు ఎట్లు అయ్యెను? పుష్కరములో పాపము ఎలానశించును. యీ విషయము పూర్తిగా వినవలెనని నారదుడు గోరెను.

[బహ్మగారు పు[తుడైన నారదునితో మీావిధముగా చెప్పెను. పూర్వము తుందిలుడను [బాహ్మణుడు పరమ శివుని గురించి తపస్సొనరించి, శివుని యొక్క ఎనిమిది

రూపములలోనొకటియగు జలరూపము నొంది, పుష్కరుడను పేరుపొందెను. అనంతరము ఓనారదా, నేను (బ్రహ్మగారు) పరమేశ్వరుని ప్రార్థించి, తీర్థరాజగు పుష్కరుని నాకమండల మందు యుడునట్లు వరము గోరితిని – ఆవిధముగా జలరూపమగు పుష్కరుని నాకమండలమందుంచుకొని జగత్తులను సృష్టించు సామర్థ్యము పొందితిని. “ సోపి పుష్కరం తీర్థరూపిణం, అహంకమండలా వాస్థాప్య జగత్కార్యం కరోమ్యహం”. ఓనారదా, కాలక్రమమున ఆంగీరసమహాముని కుమారుడు బృహస్పతి తపస్సుతో నన్ను (బ్రహ్మను) మెప్పించి గ్రహాదిపత్యమును, జలరూపమగు పుష్కరుని బొందెను. పుష్కరుడు బ్రహ్మను విడిచివెళ్ళ లేక దుఃఖముతో యుండగా “ తద్వియోగ అతి దుస్సహః ” అనిగ్రహించినబ్రహ్మ పుష్కరుని అనుగ్రహించి, బృహస్పతి ప్రతిరాశిలో ప్రవేశించిన సమయము నుంచి 12రోజులు మరియు రాశిని విడుచు సంవత్సరములోని చివరి 12రోజులు బృహస్పతితో యుండవలశినది. మిగత సంవత్సరములో పగలు మద్యకాలములో ప్రతిరోజూ రెండు ముహూర్తకాలము (3 గంటలు) ఆ రాశిలో యుండి తిరిగి నాతోనే యుండవలశినదిగా పుష్కరునికి వరముప్రసాదించెను.

| **రాశులు 12** | **పుష్కరములు12** |
|---|---|
| **మేషరాశిలో బృహస్పతి ప్రవేశించినపుడు** | **గంగా నదిపుష్కరము** |
| వృషభరాశి | నర్మదానది |
| మిధునము | సర్వస్వతి |
| కర్కాటకం | యమునా నది |
| సింహరాశి | గోదావరినది |
| కన్యరాశి | క్రిష్ణానది |
| తులరాశి | కావేరినది |
| వృశ్చికరాశి | భీమరధి |
| ధనస్సురాశి | పుష్కరిణి |
| **మకరరాశి** | **శ్రీ భద్రానది పుష్కరము (తుంగభద్ర)** |

**20-11-2020 నుండి (01-12-2020 వరకు) దీనిని ఆదిపుష్కరములు అందురు**

| | |
|---|---|
| కుంభరాశి | శ్రీ సింధు నది పుష్కరము |
| మీనరాశి | శ్రీ ప్రణీతానది పుష్కరము |

**శ్లో॥** ప్రమాణము : మేషచగంగా–వృషభేచనర్మదా–యుగ్మేచవాణి–యమునాకుళీరే గోదావరి సింహగతేచ, కన్యాగతేదేవగురౌచకృష్ణా, కావేరి తౌళ్యా–ఆమళిభీమరధి, చాపేచపుష్కరిణి–**మకరేచభద్ర,** ఘటేగురౌ సింధు, ప్రణీతా మీనేగతే పుష్కర మాహురాఖ్యః

**జలవైశిష్ట్యము :**

భారతదేశము కర్మ భూమి – భారతీయులు జలమును, నదులను పవిత్రమైన దేవతగా భావించి ఆరాధించుట మనసనాతన సంప్రదాయము జలము లేదా నీరును సంస్కృత భాషలో ఆపః అందురు జలము యొక్క మహత్తును వివరించిన మన్త్రము ఒక సారి చదవండి

***మన్త్రము:*** ఆపోవా ఇదగ్ం సర్వ విశ్వా భూతాన్యాపః ప్రాణావా ఆపః

పశవ ఆపోన్న మాపో మృత మాప, సమ్రాడాపో విరాడాప

స్వరాడాప శ్ఛందాగ్ష్యాపో జ్యోతిగ్ ష్యాపో యజూగ్ష్యాప

సత్యమాప స్సర్వాదేవతా ఆపో భూర్భువస్సువరాప ఓమ్

***భావము :*** జలమే సమస్త భూతములకు ఆధారము – జలములే ప్రాణము జలమే అన్నము అమృతము, విరాట్ స్వరూపము స్వరాట్ స్వరూపము జలములే – ఛందస్సు, జ్యోతి యజుస్సు రూపమేజలము – సత్యస్వరూపము జలమే – సర్వదేవతల స్వరూపనిలయము జలములే – భూలోక భువర్లోక సువర్లోకములకు ఆధారము జలమే.

సృష్టి ప్రారంభములో సమస్తము జలమయమే. మధు కైటభులను రాక్షసులు మహాబలవంతులు శ్రీమహావిష్ణువుతో యుద్ధమునకు తలపడి పరస్పరము శరీరములను పెంచుకొనుచూపోయిరి శరీరములు విశ్వ వ్యాప్తము కాగా శ్రీమహావిష్ణువు తనచక్రముతో వారి నిసంహరించగా ఆరాక్షసుల మేదస్సు జలములోబడి భూమి అయినది (మేదిని) జలము యొక్క ప్రాశస్త్యమును బట్టియె నదులు కొన్ని పవిత్రవంతములైనవి. పుష్కరసమయములో దేవగురువు బృహస్పతి ప్రవేశించు మేషాది రాశులను బట్టి ఒక్కొక సంవత్సరము ఒక్కొక్కనదికి మహత్తు ఏర్పడును.

శ్లో॥ : మృగరాశి గతేజీవే - తుంగభద్ర నదీ తటే స్నానం,
దానం,తథాక్షౌరం, త్రికోటికులముద్దరేత్

**భావము :** తుంగభద్ర పుష్కర సమయములో స్నానము, దానము, శ్రాద్ధము జేయువారు మూడుకోట్ల కులముల నుద్ధరింతురు.

శ్లో॥ : ప్రాతఃకాలే మహాపుణ్యం, మధ్యాహ్నే మధ్యమం ఫలం
అపరాహ్నే అధమం ప్రోక్తం, స్నానం, క్షౌరం వ్రతం తధా
పితౄనుద్దశ్య విధివద్ధిరణ్య శ్రాద్ధమాచరేత్
తతః క్రిష్ణతిలైసార్ధం పిండం దానం ప్రకల్పయేత్

**భావము :** పుష్కర సమయములో ప్రతినిత్యము ఉదయము ఆచరించు స్నానము, దానము,క్షౌరము,వ్రతము పుణ్యఫలమునిచ్చును,మధ్యాహ్నమాచరించిన "మధ్యమఫలము" అపరాహ్నమందాచరించిన అల్పఫలమునిచ్చును. పుష్కర సమయములలో హిరణ్య శ్రాద్ధము చేయవచ్చును. నల్లని నువ్వులతో పిండప్రదానము చేయవలయును.

శ్లో॥ : దానం దద్యాత్ బ్రాహ్మణేభ్యో గో,సువర్ణ, తిలాదికం,భూదానం
యధాశక్త్య వస్త్రదానంచ శక్తిత్త మకరరాశింగతేజీవే
యోధర్మం న సమాచరేత్ అజాగళస్తనవినా–తస్యజన్మ నిరర్ధకం

**భావము :** తుంగభద్ర పుష్కర సమయములో స్నాన,దానములు చేయని పురుషుని జీవితము, మేకగొంతున వ్రేలాడుస్తనములవలె నిరర్ధకము.

## శ్రీ తుంగభద్రనది ఆవిర్భావము - పరీవాహక పవిత్ర ప్రదేశముల విశ్లేషణ

**శ్లోకమ్ :** "తుంగ భద్రాచ మహాతీర్ధం – నరక ద్వార నాశనమ్
బ్రహ్మవిష్ణ్వాదిభిర్నిత్సం సేవిత శంకరేణచ
తత్ర స్నాత్వా యధాశక్తి ధనం దత్వాదరేణచ
బ్రహ్మలోక మవాప్నోతి – నాత్ర కార్యవిచారణా ॥"

**భావము :** నరక ద్వార నాశనంబగు తుంగభద్ర మహాతీర్ధము
బ్రహ్మ, విష్ణు, శంకరాది దేవతలచే సేవితంబైయుండును
తుంగభద్ర నదిలో స్నాన, దానములు సల్పువారు
బ్రహ్మలోకము బొందెదరు – ఏ మాత్రము సందేహములేదు.

తుంగ – భద్ర అను రెండు నదుల కలయికయే "తుంగభద్ర" నదిగా రూపొందినది. కర్నాటక రాష్ట్ర మందలి పడమర కనుమలలో వరాహ పర్వత శ్రేణులందు గంగమూల అను ప్రదేశమువద్ద "తుంగ" నది ఆవిర్భవించినది. అచటనుండి చిక్‌మగుళూరు, శృంగేరీక్షేత్రము, షిమొగా జిల్లాల గుండా షుమారు 147 కి॥మీ ప్రయాణించి షిమొగా నగర సమీపమున "కూడలి" అను చిన్న పట్టణము వద్ద "భద్ర" నదితో కలిశి "తుంగభద్ర"గా రూపొందినది.

తుంగభద్రానది నిరంతరము ప్రవంచు అనేక నదులు మరియు కొన్ని ఆయాకాలమునుబట్టి ఎండిపోవు కొన్ని వాగులు మస్కినల, హైరెల్లా, అల్వందనల, సింధనూర్‌నల, ఇంఛనల్‌నల, కనకగిరినల, నందిహాల్‌నల, కాప్‌గల్‌నల,లను కలుపుకొనుచూ కర్నాటక రాష్ట్రములోని కొప్పల్, గంగావతి, సింధనూర్, మన్వీ, రాయచూర్ ప్రాంతముల గుండా ప్రవహించుచూ, వరి, చెరుకు మొదలగు వాణిజ్య పంటలు పండుటకు ఉపయోగపడుచున్నది. షిమోగా నగరమునకు 15 కి॥మీ దూరమున గజనూర్ వద్ద తుంగా నదిపై ప్రాజెక్ట్ నిర్మించిరి. భద్రావతికి ఎగువభాగమున లక్కపల్లి వద్ద భద్రనదిపై భద్రాడ్యామ్, బళ్ళారి జిల్లాలోని హొస్పేట సమీపమున "తుంగభద్ర డ్యామ్" నిర్మించిరి. దాదాపు అన్నియు బహుళార్థసాధక ప్రాజెక్టులే. చిక్‌మగళూర్‌షిమోగా, ధావణగేరి, హవేరి, బళ్ళారి, కొప్పల్, రాయచూర్ జిల్లాలలో అనేక పెద్దపెద్ద పరిశ్రమలు ఈ నదీ తీరమున నెలకొల్పిరి.



## "శృంగేరి క్షేత్రము"

పురాణము ననుసరించి ఈ ప్రదేశమున శ్రీ విభాండక మహర్షి తపస్సు చేసిన స్థలము. ఇచ్చట నది మూడుపాయలుగా చీలికనొంది తిరిగి ఒకటిగా నొందిన ప్రదేశము గాన శృంగేరి పవిత్ర క్షేత్రముగా ప్రశస్తినొందినది. విభాండక మహర్షి ఒకనాడు స్నానము చేయు సమయమున వీర్యము స్కలనము కాగా ఆ వీర్యముతో ప్రవహించుచున్న నీటిని ఒక జింక దాహము తీర్చుకొనెను. ఆ జింక గర్భము ధరించి తలపై కొమ్ములుగల ఒక కుమారుని ప్రసవించి, తన జింక రూపము వదలి, బ్రహ్మలోకమునకు వెళ్ళెను. చిత్రరేఖ అను దేవకన్యయే శాపవశమున జింక రూపమునుబొంది, బ్రహ్మ గారి అనుగ్రహముచే శిశువును కని శాప విముక్తినొందెను.

శ్రీ విభాండకమహర్షి దివ్య దృష్టితో విషయము తెలుసుకొని, ఆ బాలుని పెంచి, పెద్దచేసి ఋష్య శృంగమహర్షి అని పేరిడెను. అంగదేశములో బ్రహ్మణ శాపముచే వర్షము లేకుండ గొప్ప క్షామమురాగా, ఆ దేశపు రోమపాద మహారాజు, గారు ఋష్యశృంగుని పాదస్పర్శ ద్వారా, అఖండ సువృష్టి పొంది, తన పెంపుడు కుమార్తె శాంతను (దశరథ మహారాజు కుమార్తె) ఆ మునికి ఇచ్చి వివాహము జరిపించిరి. అనంతరము శ్రీ దశరథ మహారాజు గారు ఋష్యశృంగు నిద్వారా పుత్ర కామేష్ఠి యాగము సలిపి, శ్రీరామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులను నల్వురు కుమారులను బొందెను. ఆ ఋష్యశృంగ మహర్షి తపస్సు చేసిన ప్రదేశము, మరియు స్వయముగా లింగమును ఇచట ప్రతిష్ఠ చేసిరి. ఆ లింగమునకు "ఋష్యశృంగేశ్వర లింగముగా" శాశ్వత నామము ఏర్పడినది. శ్రీ సూర్యవంశపురాజు రుక్మాంగదచక్రవర్తి పాలించిన శేఖర పట్టణము, పరీక్షన్మహారాజు గారి కుమారుడు జనమేజయరాజు సర్పయాగము చేసిన ప్రదేశము, శ్రీ మార్కండేయ మహర్షి తండ్రి శ్రీ మృకండ మహర్షి తపస్సు చేసిన ఆశ్రమప్రదేశము, ఈ శృంగేరి పరిసర ప్రాంతము. శ్రీ జగద్గురు ఆది శంకరాచార్యస్వామి వారు ఒక కప్ప ప్రసవ బాధపడుచుండగా ఒక సర్పము తన పడగ నీడతో ఎండ తగలకుండా కాపాడుచుండెడి దృశ్యమును చూచి, ఈ ప్రాంతము స్వభావజనిత క్రోధములు లేని ప్రశాన్త ప్రదేశముగా భావించి శ్రీ సురేశ్వరాచార్య స్వామి వారిని, తొలి పీఠాధిపతిగా (సాక్షాత్ బ్రహ్మాంశ సంభూతులు శ్రీ మండన మిశ్రులవారి ఆశ్రమనామము) దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదాపీఠమునందు నియమించిరి.

ఈ మఠమునకు క్షేత్రము రామేశ్వరము – తీర్థము తుంగభద్ర – పీఠశక్తి శ్రీ శారదాదేవి – పీఠాధిపతులు శ్రీ సురేశ్వరాచార్య – ఇచటి పీఠాధిపతులు సరస్వతి – పురి – భారతి – అరణ్య – తీర్థ – గిరి ఆశ్రమాది నామములతో వ్యవహరించెదరు. ఇచట పఠించు వేదము యజుర్వేదము – ఈ పీఠ ప్రధాన మహావాక్యము "అహంబ్రహ్మాస్మి"

**ప్రమాణము :** తీర్థంచ తుంగభద్రాఖ్యం, శక్తిః శ్రీ శారదేతిచ సరస్వతీ, పురీచేతి, భారత్యారణ్య తీర్థకౌ గిర్యాశ్రమముఖానిస్యు ః సర్వనామాని సర్వదా సంప్రదాయో భూరివారో యజుర్వేద ఉదాహృత ః అహంబ్రహ్మాస్మీతి తత్రమహావాక్యము దీరితమ్

ఇచ్చట శ్రీ శారదాదేవి ఆలయము, శ్రీ విద్యాశంకర ఆలయము, జనార్ధన శక్తి, గణపతి - వాగీశ్వరి, హరిహర శనైశ్చర ఆలయములు దర్శనీయములు. ఇచట తుంగానదిలోని మీన క్రీడలు చూపరులకు రమణీయదృశ్యము.

శ్రీ జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్య దక్షిణామ్నాయ శ్రీ శారదాపీఠ ప్రస్తుత పీఠాదిపతులు వేదవిద్యాపోషక చిన్తామణి, వేదపండితకల్పతరు, స్వధర్మవర్తనులు శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారు. శ్రీశ్రీశ్రీ ఉత్తరపీఠాధిపతి శ్రీ విధుశేఖర భారతీస్వామి వారల పాదపద్మములకు, మీ పాదసేవకుడు స్వయంపాకుల యలమందల కోటేశ్వర శర్మ సాష్టాంగ ప్రణామములు అర్పించుకొనుచున్నాను.

## హంపి



శ్లో॥ పంపానామ (తుంగభద్ర) నదీ పుణ్యకమలా సననిర్మితా
యస్యాంస్నాత్వా ద్విజా, బ్రహ్మ, శంకరం, శశిశేఖరం
దృష్ట్వా భక్త్యానరో సద్యోముచ్యతేభవబంధనాత్

హంపి - విజయనగరము దాటిన తర్వాత తుంగభద్రానది వేదవతి అను ఉపనదిని కలుపుకొని ప్రయాణించెను.

బెంగుళూరుకు ఉత్తరముగా షుమారు 353 కి॥మీటర్ల దూరమున బళ్ళారి జిల్లాలోని హోస్పేటకు 13కిలోమీటర్ల దూరమున గల గొప్ప క్షేత్రము, హంపి. గొప్ప చారిత్రక శిల్ప కళావైభవము గల ప్రదేశము "హంపి". ప్రధాన దేవాలయము శ్రీ విరూపాక్షేశ్వరస్వామి దేవాలయము, దేవాలయమునకు ఉత్తరము వైపు ఆనుకొని తూర్పు దిశగా తుంగభద్ర నది, చిత్ర విచిత్రముగా వంపు సొంపుల వయ్యారముతో గంభీరముగాను ప్రవహించును. ఆ ప్రదేశ దృశ్యములు చూచిననూ తనివితీరదు. వర్ణనాతీతము. తుంగభద్ర నీటి రుచి మధురాతిమధురము. క్రీ॥శ॥ 1336 నుండి 1565 సంవత్సరము వరకు హిందూ సామ్రాజ్యముగా విజయనగర సామ్రాజ్యము భారత దేశమందలి 56 యాబై ఆరు పెద్ద పెద్ద సంస్థానములకు ఏలుబడి రాజధానిగా వెలుగొందినది. క్రీ॥శ॥ 1336వ సంవత్సరమున శ్రీ హరిహర బుక్కరాయ సోదరులు శ్రీ విజయనగర హిందూసామ్రాజ్యమునకు పునాది వేసిరి. విజయనగర రాజులలో శ్రీ కృష్ణదేవరాయ ప్రభువు ప్రముఖులు. శ్రీ మాధవ విద్యారణ్యస్వామి వారు

శ్రీ రాయల వారిని పెంచి విజయనగర సామ్రాజ్యమునకు ప్రభువుగా చేసిరి. హంపి పట్టణము రాజధానిగా అష్టదిగ్గజ కవులతో సాహిత్య సార్వభౌమునిగా సాహస పరాక్రమములతో అనేక సామంతప్రభువుల సేవలతో "ఆంధ్రబోజ" బిరుదముతో శ్రీ కృష్ణదేవరాయల పేరు నలుదిశల ప్రాకినది. రాతిస్తంభములతోరణముతో గూడిన త్రాసులతో వెండి - బంగారు నాణెములు, ముత్యములు మరకతములాంటి నవరత్నములు తూచుట, శ్రీ రాయలవారి సాహసము, ధైర్యము, బుద్ధి, శక్తి, రాయలవారి శిల్ప కళాపోషణకు నిదర్శనము. సప్తస్వరములతో గూడిన విఠలేశ్వరాలయము, శ్రీ హజరాస్వామి రామాలయము, విరూపాక్షదేవాలయము, ఏనుగులశాలలు, రాణుల స్నానము గదులులాంటి అనేక భవనములు, శ్రీ కృష్ణదేవరాయలవారి గొప్ప తనమునకు నిదర్శనము. ఆనాడు హంపి, యొక పెద్ద నగరము. ఈనాడు హంపి శిల్పకళానైపుణ్య ఆలయముల శిధిల భవనముల కళాఖండములతో విలవిలలాడుచున్న విశాల నగరము.

**పురాణగాధ :** పూర్వకాలమున హంపీ నగర సమీపములో మతంగపర్వతము గలదు. వానరవీరుడు వాలిచే బహిష్కరింపబడిన సుగ్రీవుడు శ్రీ ఆంజనేయస్వామి సహితముగా (మతంగ మహర్షి అభయమివ్వగా ఇప్పుడు తుంగభద్రయని పిలువబడు) ఆకాలములో "పంపానది" తీరమున ఋష్యమూక పర్వతముపై నివశించినట్లు, అనంతరము శ్రీ రామచన్ద్ర ప్రభువు సుగ్రీవుల వారితో సఖ్యము - వాలి వధ - సీతాన్వేషణ ప్రారంభము, సీతాదేవి జాడ శ్రీరాములవారికి వినిపించిన ప్రదేశమిదియే. ఋష్యమూకము మాల్యవంతపర్వతము సమీపముననే గలదు.

పూర్వము కిష్కిందరాజ్యమునకు ముఖ్యపట్టణము హంపి నగరము. "పంపానది" (ఇప్పటి తుంగభద్ర) బ్రహ్మదేవుని మానసకుమార్తె. శివుని గురించి తపస్సుచేసి శివుని వివాహమాడిన శివభక్తురాలు. గావున ఇచ్చట శివునికి పంపాపతి యను పేరువచ్చినది. కేరళ రాష్ట్రములో పంప అను వేరొకనదిగలదు. ఇచట హంపీ విరూపాక్ష పీఠమునకు అధిపతి శ్రీ విద్యారణ్య భారతీస్వామి వారు, సనాతన ధర్మావలంబులు నైష్టికులు దర్శనము చేయుట మంచిది.



## గుణదల

ఆంధ్రప్రదేశ్ - కర్నాటక సరిహద్దు ప్రాంతములో తుంగభద్రానదీ తీరమున, కర్నాటక రాష్ట్రములోని ఈ గ్రామములో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి వారి ఆలయము గలదు. శ్రీ స్వామి వారు స్వయంభువు అని అంటారు. పంచముఖములతో. ఒక గుహలో కొండరాతిపై చెక్కిన విగ్రహమును. మహిమగల స్వామి చూడదగిన ప్రదేశము. ఈ ప్రదేశమున తుంగభద్రనదికి అవతలి తీరమున -ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని కర్నూలు జిల్లాలో గల శ్రీ మంత్రాలయ క్షేత్రము గలదు.



## కందుకూరు

(అదోని సమీపమున) తుంగభద్రానదీ తీరప్రదేశము 17వ శతాబ్ధములో ధర్మపరిపాలన, ధర్మరక్షణకై అశువులు వీడుటకు వెనకాడని వీరావేశులను వీరభద్రులందురు. శ్రీ ఈరణ్ణ స్వామి, శ్రీ శివుని ప్రమధ గణములలో శివుని కుమారుడగు వీరభద్రుని అంశ అని, ఈ ప్రాంతమున దుర్మార్గము తాండవించు నప్పుడు ఈ స్వామి దుర్మార్గులను నశింపచేసి ధర్మరక్షణ చేసితిరి. గావున ప్రతి సంవత్సరము శ్రావణ మాసములో నాల్గవ సోమవారమునకు ముందు రోజు రాత్రి ఉరుకుంద గ్రామమునందు పల్లకిలో స్వామివారిని సేవించి శ్రీవారిని పల్లకిలో చిరుతాడల్లి, తిప్పలదొడ్డి గ్రామముల గుండా కందుకూరు గ్రామ సమీపమున గల తుంగభద్ర నదీతీర్ధములో స్వామితో సహా ఆంధ్ర, కర్నాటక, రాష్ట్రమునకు చెందిన భక్తులు పవిత్రస్నానము ఆచరించెడివారు.




## శ్రీ మంత్రాలయ క్షేత్రము

గుంతకల్లు - ఆదోని మధ్య మంత్రాలయమురోడ్ "రైల్వేస్టేషనుగలదు. షుమారు మంత్రాలయ క్షేత్రము 9 కి॥మీ॥ దూరము ఉండును. కృతయుగమున శ్రీవారి నామ స్మరణతో శ్రీ లక్ష్మి ఉగ్రనరసింహస్వామి వారి ప్రసన్న అనుగ్రహము పొందిన భక్తుడు శ్రీ ప్రహ్లాదులవారు. శ్రీ ప్రహ్లాదుని అంశయే శ్రీ రాఘవేంద్రస్వామి వారి అవతరణ అని ఇచటి భక్తుల అచంచల విశ్వాసము క్రీ॥శ 1598లో కాంచీపురమునకు షుమారు 42 కీ॥మీ దూరములో గల భువనగిరి గ్రామములో జన్మించిరి. అనన్తరము యోగ శక్తి, సిద్ధి, తపోమహిమతో సజ్జనులను రక్షించుచూ భక్తులందరికి శ్రీ రాఘవేంద్రస్వామివారి వారి హృదయాంతర నివాస దైవము అయిరి. ఆంధ్రప్రదేశ్‌లో ఆదోని - కర్నూలు రోడ్ మార్గములో ఎమ్మిగనూరు


సమీపమున తుంగభద్రానదీ తీరమున మన్త్రాల యక్షేత్రమున ద్వైతమఠము స్థాపించిరి. ఇచట దేవత మంచాలమ్మ పార్వతీదేవియే ఇచ్చట మంచాలమ్మ దేవతగా ఆవిర్భవించి ఈ సమీపములోని క్షామడాంబర మహా మారీ స్ఫోటకము క్షుద్రపిశాచ రాక్షసాది దుశ్చర్యలను అణచి అందరినీ కాపాడుచున్న దేవత. గావుననే శ్రీ రాఘవేంద్ర స్వామి వారు ఈ ప్రదేశమును మఠస్థాపనకు ఎన్నుకొనిరి. శ్రీ స్వామి వారు తనతపోమహిమతో ఈ ప్రాన్తము మహిమాన్విత ప్రదేశము అయినది. ఇచట భక్తులందరికి నిత్యాన్నదానము జరుగును. శ్రీ స్వామివారు తన 72వ ఏట క్రీ॥శ॥ 1670వ సంవత్సరములో శ్రావణ బహుళ విదియ గురువారము జీవ సమాదిస్థితినొందిరి. ఈ క్షేత్రములో శ్రీ స్వామివారి ఆలయ బృందావనము శ్రీ ఆంజనేయస్వామివారి దేవాలయము, శ్రీ మృత్యుంజయేశ్వర స్వామివారి దేవాలయము దర్శనీయములు. తుంగభద్రనదీ పరినాహకము అత్యంత శోభాయమానముగాయుండును. ఇచట బస చేయుటకు వసతి గృహములు ఉచిత భోజన వసతులు గలవు. దర్శనీయ క్షేత్రము శ్రీ మన్త్రాలయ క్షేత్రము. శ్రీశ్రీశ్రీ సుబుదేంద్ర తీర్థస్వామి వారు ప్రస్తుత పీఠాధిపతి – గొప్ప తపస్వి ప్రాతఃకాలస్మరణీయులు

## గురజాల




శ్రీ మన్త్రాలయ క్షేత్రమునకు షుమారు 15 కిలోమీటర్లు దూరములో తుంగభద్రానదీతీరముగల గ్రామము గురజాల ఇచట మహిమాన్వితమగు శ్రీ రామలింగేశ్వరాలయముగలదు. తుంగ భద్రానదిలో స్నానము చేయుటకు అత్యంత అనువైన ప్రదేశము పుష్కర కాలములో దర్శనీయ ప్రదేశము.

## సుంకేశుల డ్యామ్ (లేదా) శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి ప్రాజెక్ట్



కర్నూలు నగరమునకు ఎగువ భాగమున షుమారు 25 కిలోమీటర్ల దూరమున సుంకేశుల వద్ద తుంగభద్రానదిపై కట్టిన డ్యామ్‌ను సుంకేశుల డ్యామ్ అందురు. ఇటీవల కాలములో ప్రభుత్వము శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి ప్రాజెక్ట్‌గా పేరు మార్చిరి. క్రీ॥శ 1860వ సంవత్సరమున ఆంధ్రుల భగీరదునిగా పేరొందిన బ్రిటిషు ఇంజనీరు సర్ ఆర్థర్ కాటన్ ఈ డ్యామ్‌కు అన్ని విధములా రూపకల్పన చేసి నిర్మించిరి. ఇచటినుండి వ్యవసాయ సేద్యమునకు

సాగునీరు – త్రాగుటకు కాలువ నిర్మాణముచేసి కర్నూలు కడప కాలువగా (కె.సి.కెనాల్) పేరిడిరి. ఈ కాలువ పరివాహక ప్రదేశ ప్రాంతీయ ప్రజలకు నిజముగా కె.సి.కెనాల్ అన్నపూర్ణ కాలువయే. ఇచట ప్రకృతి సౌందర్యము అత్యంత ఆహ్లాదకరము, పుష్కర యాత్రికులు చూడవలసిన ప్రదేశము. రాయలసీమ ప్రజలకు ప్రాణసమానము తుంగభద్ర



## కర్నూలు

ఉమ్మడి మద్రాసు రాష్ట్ర విభజనలో ప్రత్యేక ఆంధ్రరాష్ట్రమునకు మొదట కర్నూలును రాజధానిగా చేసిరి. తర్వాత రాజధానిని హైద్రాబాద్‌కు మార్చిరి. కర్నూలు నగరములో హంద్రీనది ఒక వైపు, తుంగభద్రానది మరియొక్క వైపు ప్రవహించుచూ ఆంధ్రప్రదేశ్‌లో ఏ నగరమునకూ లేని సౌందర్యము, కర్నూలు నగరమునకు, కర్నూలు జిల్లాకు కల్గినది. ఈ నగరములోని ప్రభుత్వ వైద్యశాల వైద్య కళాశాల రాయలసీమ ప్రజలకు నేటికినీ ప్రకాశం జిల్లాలో పశ్చిమ వాయవ్య ప్రాంత ఎగువ ప్రాంత ప్రజలకు ఆరోగ్య దేవాలయము. అనుట అతిశయోక్తిగాదు. ఇచట పాతకర్నూలు నగరములో శ్రీ షిరిడి సాయిబాబా మందిరము మరియు కె.సి.కెనాల్ ప్రక్కన ఇటీవల నిర్మించిన శ్రీ అయ్యప్పస్వామి వారి దేవాలయము చూచి తీరవలసినదే. కర్నూలుకు వచ్చిన పుష్కర యాత్రికులు తుంగభద్రనదికి సంబంధములేని నందవరములో (బనగానిపల్లె– పాణ్యముమధ్యన)ని చౌడేశ్వరి అమ్మ (శక్తి) ఆలయము, నంద్యాల దగ్గరగల మహానంది క్షేత్రము, అహోబిలము (శ్రీ నరసింహస్వామి) యాగంటి చూడవలసిన ప్రదేశములు.



## సంగమేశ్వరము

కర్నూలు నగరమునకు షుమారు 56 కి॥మీ దూరమున నంది కొట్కూరు సమీపమున మూర్లకొండ గ్రామమునకు దగ్గర శ్రీ సంగమేశ్వరక్షేత్రముగలదు. తుంగభద్ర, కృష్ణానది సంగముప్రదేశము ఈ క్షేత్రమునకు సప్తనదీ సంగమక్షేత్రము, ముక్తిక్షేత్రము అను పేర్లు కూడా కలవు. "తుంగభద్ర–వేణి–భీమరాతి, మలాపహారిణి – భవనాశి, నాదవతి, కృష్ణ అను సప్తనదుల సంగమక్షేత్రము. ఇచ్చట దేవాలయము సంగమశ్వరాలయము. దేవత శ్రీ సంగమేశ్వరస్వామి. ఈ ప్రాంతములో క్రీ॥శ 6,7 శతాబ్ధములకు చెందిన శిలా శాసనములు కలవు. ప్రస్తుతము శ్రీశైలము ప్రాజెక్టు ఎగువ నీటిచే శ్రీసంగమేశ్వరము ముంపుకు గురి అయినది. అసలు దేవాలయము నీటిలో కనబడుచున్నది.



## అలంపూర్ : (మహబూబ్‌నగర్ జిల్లా)

కర్నూలుకు 27 కిలోమీటర్ల దూరమున ఉత్తరవాహినియగు తుంగభద్రా నదీతీరమున మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన క్షేత్రమే అలంపురక్షేత్రము. సికింద్రాబాద్ – కర్నూలు మధ్యలో అలంపూర్ రోడ్ రైలుస్టేషను గలదు. అలంపూర్ క్షేత్రమును దక్షిణకాశి” అని అందురు.

ఇచట వైదిక, బౌద్ధ, జైన మత సంప్రదాయ సంస్కృతీ రూపమగు కళాఖండములు శాసనములు ఆలయ గోపుర నిర్మాణములు కనబడును. క్రీస్తుకు పూర్వము గల వైదిక బౌద్ధ నిర్మాణములు క్రి॥శ 1,2,3 శతాబ్దములుకు చెందిన శాతవాహన, ఇక్ష్వాకు రాజులు 4వ శతాబ్దికి చెందిన గుప్తరాజులు, 6,7 శతాబ్దములకు చెందిన పల్లవులు బాదామి చాళుక్యులు, కల్యాణి చాళుక్యులు, 12,13 శతాబ్దములకు చెందిన ఓరుగంటి కాకతీయరాజులు. 15వ శతాబ్దికి చెందిన విజయనగరరాజులు, ఆ తర్వాత హైద్రాబాద్ నవాబుల పరిపాలనలో అలంపురము విభిన్న సంస్కృతి సంప్రదాయములతో విరాజిల్లిన క్షేత్రము. ఇచట నిర్మాణములు శిలాశాసనములు, విధ్వంసమునకు గురి అయినట్టు శిధిల శాసనములను బట్టి తెలియుచున్నదని చారిత్రకుల అభిప్రాయము..

ఇచటి గ్రామదేవత ఎల్లమ్మగాన ఎల్లమ్మపురము అని కాలాంతరము అలంపురముగా రూపొందినదని చారిత్రకుల అభిప్రాయము. హలాపురము, హలంపురము అని గూడా పూర్వకాలమున పిలిచెదరని శాసనముల ద్వారా తెలియచున్నది. పూర్వకాలమున అలంపురము ప్రసిద్ధినొందిన విద్యాపీఠము. ఇచట బ్రహ్మరాసిపండిత, భావనాశక్తి పండిత, త్రిలోచనమునినాథ, విద్వారాశి మొదలగు పండితులు పనిచేసిన విద్యా పీఠమని శాసనాధారముల వలన తెలియుచున్నది.

శ్రీశైలక్షేత్రమునకు హద్దులుగా నాలుగుదిశల నాలుగు ద్వారములు కలవు. తూర్పు ద్వారము త్రిపురాంతకము (ప్రకాశం జిల్లా), దక్షిణము ద్వారము సిద్ధ వఠము (కడప జిల్లా) పడమర ద్వారము అలంపురము (మహబూబ్ నగర్ జిల్లా) ఉత్తర ద్వారము ఉమామహేశ్వరము (నల్గొండ జిల్లా)

**ఈ క్షేత్రములో నవ బ్రహ్మల ఆలయములు గలవు**

1. బాలబ్రహ్మేశ్వరాలయము (క్షేత్రపాలకునిగా ప్రధాన దేవాలయము)
   దక్షిణభాగమున శ్రీ వేంకటేశ్వరాలయము

2. గరుడబ్రహ్మేశ్వరాలయము
3. స్వర్గబ్రహ్మేశ్వరాలయము
4. పద్మబ్రహ్మేశ్వరాలయము
5. తారకబ్రహ్మేశ్వరాలయము (పూర్తిగా ధ్వంసమయినది)
6. కుమారబ్రహ్మేశ్వరాలయము
7. అర్కబ్రహ్మేశ్వరాలయము
8. వీరబ్రహ్మేశ్వరాలయము
9. విశ్వబ్రహ్మేశ్వరాలయము

ఇంకనూ మహాద్వారము క్రింద శ్రీ కామాక్షి – ఏక్రామేశ్వరుల ఆలయము గలదు.

అష్టాదశ శక్తి పీఠములలో ఐదవ స్థానమలరించిన శ్రీ జోగుళాంబ ఈ క్షేత్రదేవత నిత్యానాధరసద్దుని, రసరత్నాకరములో యోగాంబగా, యోగీశ్వరిగా శ్రీ జోగుళాంబను వర్ణించడమైనది.

ఈ ఆలయము నేడు పూర్తిగా శిధిలమయినది. మూల విగ్రహము భద్రముగా యున్నది. తుంగభద్రానదీతీరమున గల కోటదర్శనీయ ప్రదేశము. కోటలోని శ్రీ సూర్యనారాయణాలయము శ్రీ నరశింహాలయము, శ్రీ ఆంజనేయస్వామి ఆలయము. శ్రీ దత్తాత్రేయస్వామి, శ్రీ బసవేశ్వరస్వామి, శ్రీ నీలకంఠేశ్వరస్వామి ఆలయములు దర్శనీయములు. కోటకు 5 ద్వారములు కలవు. తూర్పు ద్వారము నదిలోనికి గలదు.

అలంపుర క్షేత్రమునందు పదునెనిమిది (18) తీర్థములు అరువది నాలుగు (64) తీర్థ ఘట్టములు గలవు. దాదాపు చాలాతీర్థములు, తీర్థ ఘట్టములు అనంత కాలగర్భములో ధ్వంసమయి కనీస రూపమునకు నోచుకోక నశించిపోయినవి.

**తీర్థములు :** 1) అంతర్గంగతీర్థము 2) పాపనాశిని తీర్థము 3) ప్రధమబ్రహ్మ తీర్థము 4) చాయామల్లిఖార్జున తీర్థము 5) వేదాసంగమ తీర్థము 6) గణికాసిద్దేశ్వర తీర్థము 7) మోక్షేశ్వర తీర్థము 8) భుజంగ తీర్థము 9) బ్రహ్మనారాయణి తీర్థము 10) మణికర్ణికా తీర్థము 11) ప్రయాగమాధవి తీర్థము 12) అగ్నీశ్వర తీర్థము 13) దేవద్రోణి తీర్థము 14) శుక్రేశ్వర తీర్థము 15) నాగభోగేశ్వర తీర్థము 16) సోమసిద్దేశ్వర తీర్థము 17) నాదాసంగమేశ్వర తీర్థము 18) కలకలేశ్వర తీర్థము

## అష్టాదశ శక్తి పీఠములు (18)

| అష్టాదశ శక్తి పీఠము పేరు | సంభందిత రాష్ట్రము / దేశము |
|---|---|
| 1) లంకాయాం శాంకరీదేవి | శ్రీలంక |
| 2) కామాక్షీ కాంచికాపురీ | తమిళనాడు |
| 3) ప్రద్యుమ్నే శృంఖలాదేవి | గుజరాత్ |
| 4) ఛాముండా క్రౌంచపట్టణే | కర్నాటక |
| 5) హరిక్షేత్రే కామరూపి | అస్సాం |
| 6) పీఠాయా పురుహూతికా | ఆంధ్రప్రదేశ్ |
| 7) ఓఢ్యానాం గిరిజాదేవి | ఒరిస్సా |
| 8) మాణిక్యాం దక్ష వాటికా | ఆంధ్రప్రదేశ్ |
| 9) ఏకవీరికా మాహుర్యాం | మహారాష్ట్ర |
| 10) ప్రయాగే మాధవేశ్వరి | ఉత్తరప్రదేశ్ |
| 11) జ్వాలాయాం వైష్ణవీదేవి | హిమాచలప్రదేశ్ |
| 12) గయా మాంగల్యగౌరికా | భీహార్ |
| 13) హరిద్వారే మహామాయా | ఉత్తరప్రదేశ్ |
| 14) ఉజ్జయన్యాంతు కాళికా | మధ్యప్రదేశ్ |
| 15) కొల్హాపురీ మహాలక్ష్మీ | మహారాష్ట్ర |
| 16) కాశ్మీరేతి సరస్వతి | కాశ్మీర్ |
| 17) అలంపురీ జోగులాంబ | ఆంధ్రప్రదేశ్ |
| 18) శ్రీశైలేభ్రమరాంబికా | ఆంధ్రప్రదేశ్ |

**ఫలశృతి :** అష్టాదశాచపీఠాని యోగినాం మోక్షదాయిక
త్రిసంధ్యం యః పఠేన్నరః సర్వకామఫల ప్రదం,
సర్పవృశ్చికచోరాది సర్వవ్యాధౌవినశ్యతి.

## ద్వాదశ జ్యోతిర్లింగస్తోత్రము

| జ్యోతిర్లింగము పేరు | సంభందిత రాష్ట్రము |
|---|---|
| 1. సౌరాష్ట్రే సోమనాధంచ | గుజరాత్ |
| 2. శ్రీశైలే మల్లిఖార్జునమ్ | ఆంధ్రప్రదేశ్ |
| 3. ఉజ్జయన్యాం మహాకాళం | మధ్యప్రదేశ్ |

| | | |
|---|---|---|
| 4. | ఓం కారే అమలేశ్వరమ్ | గుజరాత్ |
| 5. | కేదారం హిమాలయేచ | ఉత్తరప్రదేశ్ |
| 6. | ఢాకిన్యాం భీమశంకరమ్ | మహారాష్ట్ర |
| 7. | వారణాస్యాంచ విశ్వేశమ్ | ఉత్తరప్రదేశ్ |
| 8. | త్ర్యంబకం గౌతమీతటే | మహారాష్ట్ర |
| 9. | ప్రజ్వల్యాం వైద్యనాధంచ | బీహార్ |
| 10. | నాగేశం దారుకావనే | గుజరాత్ |
| 11. | సేతుబంధేచ రామేశం | తమిళనాడు |
| 12. | ఘృశ్నేశంచ విశాలకే | మహారాష్ట్ర |

**ఫలశృతి :** ద్వాదశైతాని నామాని త్రిసంధ్యంయః పఠేన్నరః
ససర్వపాప వినిర్ముక్తః, సర్వసిద్ధిపలంల భేత్

## స్నాన లక్షణం

శ్లో ॥ సంకల్పయుక్త పఠనం మార్జానం చాఘ మర్షణం।
దేవాది తర్పణం చైవ స్నానం పంచాంగముత్తమమ్॥
కర్షమాత్ర సువర్ణేన తదర్ధార్ధేన వాపునః
ఆచార్యం ప్రతిమాం కృత్వా యధా విభవ మర్చయేత్॥
రజతే నవధాసింహం యధాశక్త్యా వినిర్మితం।
గంగాయాః ప్రతిమాం కృత్వా రాజతీం వా స్వశక్తితః।
అశక్తో హృదయేధ్యాత్వా తతః పూజాం సమాచరేత్।
ఆగచ్ఛ విబుధాచార్య కన్యస్థ సుర పూజిత॥
తవపూజాం కరిష్యామి తుంగభద్ర సహితస్యవై
జీవేన జీవరూపోసి కన్యస్థోపి సురార్చిత॥
తవపూజాం కరిష్యామి తుంగభద్ర సహితస్యవై।
విష్టరం పాద్యమర్ఘ్యం చ దాతవ్యం సురమంత్రిణే॥
చతుర్భుజం దండహస్తం వరదాభయ పాణినం।
గజసింహ సమారూఢం గురుం ధ్యాత్వానమామ్యహం॥
ఉపచారైష్షోడ శభిర్గురు పూజాం సమాచరేత్॥
బృహస్పతే సురాధ్యక్ష ఇతిచార్ఘాణి దాపయేత్।
తతస్తు తుంగభద్ర పూజాం సుసంకల్ప్య సమాచరేత్॥

## తుంగభద్రపుష్కర స్నానఫలము

**శ్లోకము :** 1.భాగీరధ్యాం వర్షమేకం ప్రాతస్నానేన యత్ఫలం,
తుంగభద్ర జలం స్పృశ్యాలభేత్ మకరగతేగురౌ

2. స్నానేన వర్షజంపుణ్యం గంగా యమున సంగమే
తుంగభద్ర జలం పీత్వా లభేత్ మకరగతే గురౌ

3. సకృత్స్నానం కరోధ్యస్తు, సర్వపాపైః ప్రముచ్యతే
దృష్ట్వా, స్పృశ్యా, జలంపీత్వా, మకరయుక్తే బృహస్పతే

4. నర్మదాయాం తపః కుర్యాత్, వారణాస్యాం తనుంత్యజేత్
దానం దద్యాత్కురుక్షేత్రే, లభేన్ముక్తి పదం త్రయం
త్రివిధం తుంగభద్రాయాం అధికంలభతేనరః

**భావము :** 1. సంవత్సర కాలము ప్రతిరోజూ గంగానదిలో స్నానము చేసిన ఫలము పుష్కర దినములలో తుంగభద్రనదీ జలమును, తాకినంతనే లభించును.

2. సంవత్సర కాలము నిత్యము గంగా యమున సంగమమందు స్నానము చేసిన ఫలము పుష్కర దినములలో తుంగభద్రనదీజలము త్రాగినంతనే కల్గును.

3. మకరరాశిలో బృహస్పతి యున్నకాలములో తుంగభద్ర నదిని (తుంగభద్ర పుష్కరములు సంవత్సరము లోపల) చూచిన, తాకిన, జలము త్రాగిన సమస్త దోషములు నశించును.

4. నర్నదా తీరమందు తపస్సు, కాశిలో మరణము, కురుక్షేత్రములో దానము, యీ మూడు ఫలములు ఒకేసారి తుంగభద్రనది పుష్కర రోజులలోజేసిన స్నాన, దాన, పిండప్రదానముల వలన కలుగును.

## శ్రీ తుంగభద్రనది పుష్కర స్నాన సంకల్పః

ఆస్యాం మహానద్యాం సమస్తపాప క్షయార్ధం, మకరగతే దేవగురౌ, సార్ధ త్రికోటి తీర్ధ సహిత, తీర్ధరాజ సమాగమాఖ్య మహాపర్వణి పుణ్యకాలే తుంగభద్రనదీ స్నాన మహం కరిష్యే। ఇతిస్నాత్వా (పైవిధంగా చెప్పుకొని సాధారణస్నానం ముమ్మారు మునిగి లేచి ఆచరించి,) పునః ఆచమ్య (కేశవ నామములతో ఆచమనము చేసి)

**శుద్ధ్యర్ధం :** ఉత్తిష్ఠంతు భూతపిశాచాః ఏతే భూమి భారకాః
ఏతేషా మవిరోధేన బ్రహ్మకర్మ సమారభే

**ప్రాణాయమ్య :-** ఓం భూః ఓం భువః ఓగ్ః సువహ ఓం మహః ఓం జనః ఓం తపః ఓగ్ం సత్యం ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమాహి ధియో యోనః ప్రచోదయాత్॥ ఓం మాపోజ్యోతీరసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్

**మహాఃసంకల్పం :-** ఓం మమోపాత్తదురితక్షయ ద్వారా శ్రీమహావిష్ణో రాజ్ఞయా ప్రవర్తమానస్య అద్యబ్రహ్మణః ద్వితీయపరార్ధే శ్వేతవరాహకల్పే వైవస్వత మన్వంతరే, కలియుగే, ప్రధమ పాదే, జంబూద్వీపే భరతవర్షే భరతఖండే మేరోర్దక్షిణ దిగ్భాగే శ్రీశైలస్య నైఋుతి, పశ్చిమ దిగ్భాగే తుంగభద్ర కావేర్యోర్మధ్యదేశే. బ్రహ్మ గంగాది హరిహరాది సమస్తదేవతా సన్నిధౌ అస్మిన్, వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన శార్వరి నామసంవత్సరే దక్షిణాయనే, శరదృతౌ కార్తీకమాసే శుక్ల పక్షే..తిథౌ... వాసరే, శుభనక్షత్రే, శుభయోగే, శుభకరణే, ఏవంగుణ విశేషణ విశిష్టాయాం, శుభతిథౌ, శ్రీమాన్ (గోత్రము చెప్పుకొనవలెను) ............ గోత్రః (పేరు చెప్పుకొనవలెను)...... నామధేయోహం, ధర్మపత్నీ సమేతస్య, సకుటుంబస్య..... గోత్రః..... నామధేయః సహకుటుంబాయాః మమ ఇహజన్మని, జన్మాంతరేషుచ, బాల్య, కౌమార, యౌవన వార్ధకేషు, జాగ్రత్స్వప్న సుషుప్త్యాద్యవస్థాసు జ్ఞానతో జ్ఞానతశ్చ, కామతో కామతః స్వతః పరప్రేరణయావా, సంభావితానాం, సర్వేషాం, పాపానా మపనోదనార్థం, అఖండచైతన్య సిద్ధ్యర్థం, మకరగతే దేవగురౌ సార్ధత్రికోటి తీర్ధసహిత పుష్కర ప్రయుక్త మహాపర్వణి పుణ్యకాలే.... దివసే

(నదీతీరమున ఉన్న మట్టిని తీసికొని)

భూమి ర్ధేనుద్దరణిలోకధారిణి ఉద్ధృతాసి వరాహేణ కృష్ణేన శతబాహునా॥ కాండా త్కాండా త్ప్రరోహంతీ పరుషః పరుషః పరి। ఏవానోదూర్వే ప్రతను సహస్రేణ శతేనచ। యాశతేన ప్రతనోషి సహస్రేణ విరోహసి। తస్యాస్తే దేవీష్టకే విదేమ హవిషావయం॥అశ్వక్రాన్తే రధః క్రాన్తే విష్ణుక్రాన్తే వసుందరా, శిరసాధారయిష్యామి రక్షస్వమాంపదే పదే॥మృత్తికేహనమే పాపం యన్మయాదుష్కృతం కృతం। మృత్తికే బ్రహ్మదత్తాసి కాశ్యపేనాభి మంత్రితా।

మృత్తికేదేహిమే పుష్టిం త్వయి సర్వం ప్రతిష్ఠితం।
మృత్తికే ప్రతిష్ఠితే సర్వం తన్మే నిర్ణుదమృత్తికే
త్వయాహతేన పాపేన గచ్ఛామి పరమాంగతిం॥

ముమ్మారు స్నానము చేసి నీటితోనే మధ్యమవ్రేలి కొనతో ఊర్ధ్వపుండ్రము పెట్టుకొనవలయును.

# దేవర్షి పితృతర్పణము

ఆచమ్య, పూర్వోక్త ఏవంగుణ...శుభతిథౌ శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం స్నానాంగ దేవర్షి పితృతర్పణం కరిష్కే, బ్రహ్మాదయోయే దేవాఃతాన్‌దేవాగ్ స్తర్పయామి। భూర్భువస్సువర్దేవాగ్ స్తర్పయామి॥

కృష్ణద్వైపాయనాదయోయే ఋషయః తానృషీగ్ స్తర్పయామి తర్పయామి। సర్వాన్ ఋషీగ్ స్తర్పయామి 2.సర్వాఋషి పత్నీ స్తర్పయామి2, సర్వాన్ ఋషి పుత్రాగ్ స్తర్పయామి 2, సర్వాన్ ఋషి పౌత్రాగ్ స్తర్పయామి॥ భూఋషీగ్ స్తర్పయామి2, భువఋషీగ్ స్తర్పయామి 2, సువఋషీగ్ స్తర్పయామి 2, భూర్భువస్సువ ఋషీగ్ స్తర్పయామి2.

ప్రాచీనావీతీ–సోమః పితృమాన్ యమాయోంగిరస్వా అగ్నిష్వాత్తా అగ్నిః కవ్యవాహానాదయో యేపితరస్తాన్ పితౄగ్ స్వధానమస్తర్పయామి స్వధానమ స్తర్పయామి స్వధానమ స్తర్పయామి।

2. తైలదానము-శ్లో॥ తిలతైలసముద్భూతం, సర్వారిష్టనివారణం,
తుష్టిదం బలదం యస్మాదతశ్శాంతి ప్రయచ్ఛమే,
ఫలం- తైలదాతా నరోయస్తు నరకం నైవపశ్యతి

3. మదురదానం- శ్లో॥ నానాపుష్పరసోద్భూతం, శత్రూణామ.
వల్లభం దానేవ మధున్సమ్యక్, మమపాపం ప్రణశ్యతు,
ఫలం- దాతాతు మధునోయస్తు, మాధవస్య పురంప్రజేత్,

4. క్షీరదానం- శ్లో॥ ప్రాణినాం జీవనం క్షీరం, పితృ దేవ ప్రియంసదా,
శాంతిదం పుష్టిదం యస్మా దతశ్శాంతిం ప్రయచ్ఛతు,
ఫలం- క్షీరదాన పరోయస్తు లక్ష్మీశ్రీభ్యాం సమన్వితః

## అయిదవ దినము

ధాన్యపు బండి, దున్న పోతు (లేక గేదె) ఎద్దు, నాగలి, దానములు చేయవలయు.

5. పంచమదినే, వివస్వద్రూపీ. పరమాత్మ ప్రీతయే, ధాన్య శకట, మహిష వృషభహలదానానికరిష్యే.

1. ధాన్యశకటదానం-శ్లో॥వాహయోగ్యం రథంభుక్తిము క్తిప్రదమభీష్టదం,
దదామి ధాన్యసంపూర్ణ మహంవిష్ణోసుతుష్టయే,
ఫలం సంపూర్ణధాన్య శకటం దత్వాస్వర్గేసుఖీ భవేత్,

2. మహిషదానం-శ్లో॥ యమవాహీచమహిషి, మృత్యురూపేణసంస్థితా,
సర్వవ్యాధిహరానిత్య మతశ్శాంతిం ప్రయచ్ఛమే
ఫలం- మహిషీం చప్రదాతాతు గంధర్వాధి పతిర్భవేత్,

3. వృషభదానం-శ్లో॥వృషభోధర్మ ఏవస్యా న్మహాదేవ ప్రియస్సదా,
ప్రదానే నాస్యపాపానాం శాంతిరస్తు సదామమ
ఫలం- వృషభస్య ప్రదాతాతు కైలాసే సుఖమాప్నుయాత్,

4. హలదానం-శ్లో॥ యుగరజ్జు సమాయుక్తం, లాంగలంజీవనం స్మృతం,
బలరామయుతం యస్మాత్ప్రయచ్ఛామి ద్విజాతయే,
ఫలం- హలదాతాతు యోమర్త్యో యూశ్వరస్య ప్రియోభవేత్

## ఆరవ దినమునందు

ఔషధము, కర్పూరము, కస్తూరి, మంచిగంధము, దానములివ్వవలెను.

షష్టే అరుణరూపే, పరమాత్మ, ప్రీతయే, ఔషధ, కర్పూర కస్తూరీ హరిచందన దానానికరిష్యే,

1. ఔషధదానం–శ్లో॥ప్రాణినాం జీవనోపాయం, సామేనోత్సాది తాపురా,
ఔషధంత్వాం ప్రదాస్వామి. తేనాహంస్యాన్నిరామయః
ఫలం– ఔషధం రోగిణేదద్యాదారోగ్యం లభతేనరః

2. కర్పూరదానం–శ్లో॥ కర్పూరం రుచిరం విప్రగృహాణేమం సుపూజితం
పుణ్యగంధఫలం, మేస్యాల్లక్ష్మి సంప్రియతాంసదా.
ఫలం– కర్పూరస్యప్రదాతాతు, కమలాయాః పురం వ్రజేత్.

3. కస్తూరీదానం–శ్లో॥ కస్తూరీ భాగ్యదోభవ్యా – దేవమర్త్య ప్రియంసదా–
దానేనసుఖదం భాగ్యం శాంతి శ్చాస్తుసదామమ,
ఫలం– కస్తూరీ ప్రదదోయస్య, గంధర్వం లోకమాప్నుయాత్.

4. చందనదానం–శ్లో॥ గంధం మృష్టంమృదుసదా–తాపఘ్నం హర్షవర్ధనం–
సర్వదేవప్రియంయస్మా దతశ్శాంతిం ప్రయచ్ఛమే,
ఫలం– చందనస్యప్రదాతాతు. చంద్రేణ సహమోదతే.

## ఏడవ దినమునందు

ఇల్లు, పీట, పక్క, పల్లకీలు దానము చేయవలయును.
శయ్యాందోళికా దానాని కరిష్యే.

1. గృహదానం– శ్లో॥ దేవాదీనాం నివాసంత్వం –ప్రాణినాం శరణం
తథా తదామే శ్రమవిశ్రాంత్యై – గృహం సోపస్కరం భవ–
ఫలం– గృహదాతాతు యోమర్త్యో దీర్ఘాయుర్జాయతే–ధృవం
గృహదానము చేయునపుడు యింటిముందర దానముచేయవలయును.
అలంకరించిన యింట్లో ప్రవేశపెట్టవలయును.
శ్లో॥ సోపస్కరం గృహం ప్రవేశయేత్–దేహళీ సమీపే దానం కుర్యాత్.

2. పీఠదానం–శ్లో॥ విష్టరం బ్రహ్మదైవత్యం – యోగసాధన ముత్తమం
పీఠం త్వాహం ప్రదాస్వామి సుఖమస్తు సదామమ
ఫలం– పీఠ దానేన లభ్యరతే సింహాసన పదంవరం.

3. శయ్యాదానం–శ్లో॥ రాస్మాద శూన్యం శయనం – కేశవస్య శివస్యచ –
తథా మమాప్యశూన్యం స్యాచ్ఛయనం జన్మజన్మని
ఫలం–“శయ్యామాందోళికాదాతా సర్వాన్కామానవాప్నుయాత్–
శ్వేతకంబళపరిధానం శయ్యార దద్యాత్” –తెల్లని కంబళి దుప్పటి

పరచి శయ్యాదానము చేయవలయు.

4. ఆందోళికాదానం–శ్లో॥ వాహనా మతి శ్రేష్టాంతు–వలవాహ్యం
వస్త్రవేష్టితం - ఆందోళికాం ప్రదాస్వామి -
ఆరోహత్వం దిజోత్తమ – పించదేశేదానం – సధూళిపింఛం గ్రాహయేత్.

## ఎనిమిదవ దినమునందు

గంధపుచక్క, పువ్వులు, దుంపలు, అల్లము దానముచేయవలయును.

1. అష్టమదినే అంశుమద్రూపీ - పరమాత్మ ప్రీతయే - గంధదారు, పుష్ప, మూల, ఆర్ధ్రక దానాని కరిష్యే.

గంధ(దారు)దానం –శ్లో॥మలయాద్రి సముద్భూతం - సరంభూరుహ
నాయకం గంధదారు ప్రదాస్వామి - విష్ణు ప్రీతికరంశుభం
ఫలం– గంధప్రదాతాయోమర్త్యో - లోకం గాంధర్వ మశ్నుణే.

2. పుష్పదానం - శ్లో॥ మనోహరాణి పుష్పాణీ, సర్వదేవ ప్రియానిచ -
అతస్తేషాం ప్రదానేన సౌమరస్యం భవేన్మమ
ఫలం - పుష్పాణాంతు స్రదానేన శక్రేణ సహమోదతే.

3. మూలదానం–శో॥ మూలం మునినామా హారం దుర్భిక్షేజీవన
ప్రదం అతస్తాని ప్రదాస్వామి మూలాని ద్విజసత్తమ -
ఫలం - మూలానంతు ప్రదానేన, విష్ణునా సహమోదతే.

4. ఆర్ధ్రక దానము - శ్లో॥ఆర్ధ్రకం సర్వరోగాణాం - ఔషధం
రుచివర్ధనం - తస్యదానేన, మేనిత్యం, ఆరోగ్యం సుఖవర్ధనం -
ఎఫలం– ఆర్ధ్రకంయో నరోదద్యాద్గాంధర్వం లోకమాప్నుయాత్.

## తొమ్మిదవ దినమందు

శ్రాద్ధము, పిండదానము, దాసీదానము, కన్యాదానము చేయవలెను.

నవమేదినే, ఇంద్రరూపీ–పరమాత్మ - ప్రీతయే–శ్రాద్ధ పిండదాన, దాసీదాన కన్యాదానాని కరిష్యే.

1. శ్రాద్ధము–శ్రాద్ధము మూడు విధములు, హిరణ్య శ్రాద్ధము. (అనగా డబ్బు సర్వపదార్ధముల ప్రత్యామ్నాయము క్రింద పెట్టి శ్రాద్ధము చేయుట)

అయన(శాద్ధాదులవలె. ఆమ(శాద్ధము(అనగా బియ్యము, పప్పు మొదలగునవి యిచ్చుట) అన్న (శాద్ధము. పుష్కరాదుల యందు హిరణ్య (శాద్ధము చేయవచ్చును. అన్న (శాద్ధము చేసిన తప్పు లేదు. (బాహ్మణులుకూడ, హిరణ్య (శాద్ధము చేయవలయునని శాస్త్రము, దేశాచారముకూడ గలదు. దీనికి (ప్రమాణములు కలవు. (గంధవిస్తర భీతిచే (వ్రాయలేదు.

ఫలం- (శాద్ధం కృత్వాతు ధర్మాత్మా - సంతానం లభతేనరః

2. పిండదానము - యవపిండి, గోధుమ, బియ్యపు పిండి, దేనిలో గాని నువ్వులుగాని, నువ్వుపిండిగాని కలిపి, రేగుపండ్లవలెజేసి పిండములు వేయలయును. పిండములు వేయు (క్రమము చ(క్రరూపముగా పైన చూపబడినది. ఆ(ప్రకారముగా పిండములు వేయవలయును.

3. దాసీదానం - శ్లో॥ క్షీరోదార్ణవ సంభూతా, లక్ష్మిర్దాసీ సముద్భవ, తధాసంసార తరణే। భవమేత్వం సహాయినీ,
శిరోభాగే దాసీదానం చేయవలయును. మూల్యంవాదాసీంవా దద్యాత్, దాసీని యివ్వవలయును. లేక (ప్రతినిధి డబ్బు నివ్వవలయును
ఫలం- దాసీం శయ్యాంచయో దద్యాత్స్వర్గలోకే సుఖీభవేత్.

4. కన్యాదానం - శ్లో॥ త్వంగౌరీ శంకరాయాస్మైవరాయ విని వేదితా -
దేవసంతతి వృధ్యర్థం కన్యేవాంఛిత మస్తుమే -
ఫలం- సురూపాయ, సుశీలాయా (శో(త్రియస్యాత్మ జాయచ, కన్యాం దద్యాత్సు ఖలోకా, లభతే నా(త్రసంశయః

## పదియవ దినమునందు

హరిహరపూజ లక్ష్మిపూజా, నదీపూజా, గౌరీపూజ, చేయవలయును.

దశమదినే, పర్జన్యాత్మక, పరమాత్మ (ప్రీతయే హరిహరపూజా లక్ష్మీగౌరీ, నదీపూజాచ కుర్యాత్, శాక, సాల(గ్రామ, పుస్తక దానాని కరిష్యే.

1. లక్ష్మి గౌరీ, నదీ (ప్రతిమలు చేయించి వానిని పూజించి (బాహ్మణునకు పూజా (ప్రతిమను దాన మీయవలయును.

2. శాకదానం - శ్లో॥ శక్యతేస్నమసేనాత్తుం తేనశాకము దాహృతం।
దదామి (బాహ్మణాయైతచ్ఛాకం శోకవినాశనం॥

ఫలం- శాకదానరోయస్తు। శక్రేణ సమతాం లభేత్।

3. సాలగ్రామదానం-శ్లో॥ సాలగ్రామ శిలాచక్రే -

భువనానిచతుర్ధశ యస్మాత్తస్మాచ్ఛివం మేస్యాదతశ్శాంతిం ప్రయచ్ఛమే

ఫలం- సాలగ్రామ శిలాదానం యోదద్యాదుత్త మోత్తమం

భూ చక్రం తేనదత్తం స్యాత్స శైలవనకాననం.

4. పుస్తకదానం -శ్లో॥ బ్రహ్మ వక్త్రస్థితాదేవి నృతిరూపీ మహేశ్వరీ

మద్వాచి సర్వదానాత్యం కురుపద్మాసన స్థితా.

ఫలం- పుష్కరే పుస్తకందానం అన్నదానం కరోతియః

సర్వదాసుఖమాప్నోతి పరత్రేహ చ మానవః

## పదకొండవ దినమునందు

ఏనుగు, అశ్వము దాసి సర్వదానములు చేయవలయును.

ఏకాదశదినే విష్ణురూపీ పరమాత్మాస ముద్దిశ్య గజాశ్వాది సర్వదానాని కరిష్యే.

ఫలం- గజాశ్య రథదానంచ దాసీదానం విశేషత్ణ దానం కృత్వాతు ధర్మాత్మా రాజరాజో భవిష్యతి.

## పండ్రెండవ దినమునందు

తిలలు షోడశమహాదానములు చేయవలయును. మేకదానం చేయవలయును.

1. తిలదాన ఫలం - శ్లో॥ ద్వాదశదినే పరమాత్మ ప్రీతయే

తిలాజాది షోడశమహాదానానికరిష్యే.

ఫలం- తిలదానేన సర్వాపద్విని వారయతిధృవం

2. అజాదానము - ఫలం- అజాదానం క్రమాద్దాత్వా జ్ఞానీ భవతినిశ్చయం.

## షోడశమహాదానములు (16)

శ్లో॥ గావ-సువర్ణ మహిషీ రత్నానిచ సరస్వతి కన్యాపత్నీ హయోనాగో

దాసీ తౌల్యం గృహం మధు అజా

- శయ్యా చ శకటం మహాదానాని షోడశ.

## దశదానములు (10)

గో-భూ-తిల-సువర్ణ, ఆజ్య, వస్త్ర, ధాన్య, గుడ, రజత,

లవణ మిత్యాహుః దశదానాః ప్రకీర్తితా

## మొదటి రోజు కథ

(బంగారము, వెండి, ధాన్యము, భూదానము)

**భూదాన మహిమ** (సంక్షిప్తముగ)

నారదమహర్షి బీష్ముల వారికి వినిపించిన విషయము.

పూర్వము ఒక బ్రాహ్మణ అగ్రహారమునకు దుర్మార్గుడు, నిర్దయుడు, కామాంధుడైన గ్రామాధికారి యుండెను. అతడు తన దుర్మార్గముతో బ్రాహ్మణుల భూములను అపహరించి, స్త్రీలను మానభంగపరచుచూ. తనకెదురు లేదని దుర్మార్గముతో చరించుచుండెను. ఆగ్రామాధికారి ఒకనాడు యుంపుడుగత్తెతో ఒక ఇంటిలోయుండగా, విసిగిబాధలొందుచున్న ప్రజలు ఆస్త్రీని బయటకు పిలిచి ఆగృహము తగలబెట్టిరి, దుర్మార్గుడైన ఆగ్రామాధికారి మంటలలో పడికాలిపోయెను.

శ్లో॥ నవిషం విష మిత్యాహ్ణు - బ్రహ్మస్వంవిషముచ్యతే
విషం ఏకాకినం హన్తి - బ్రహ్మస్వం పుత్ర పౌత్రకమ్.

దుర్మార్గముతో, సజ్జన, బ్రాహ్మణుల ద్రవ్యము, భూమి మొదలైనవి లాగుకొనుటమే భయంకరమైన విషము. వాస్తవముగా విషము ఒకరినే చంపును. సాధు, సజ్జన, బ్రాహ్మణ ద్రవ్యము అపహరించినవాని ముందు మూడు తరములవారు, తర్వాత మూడతరములవారు నరకములోబడి యాతనలు అనుభవించెదరు, చనిపోయిన గ్రామాధికారి నరకములో అనేక యాతనలు అనుభవించుచుండెను.

కొంత కాలమునకు ఆగ్రామాధికారి వంశములోని పురుషుడు తుంగభద్ర పుష్కరసమయములో "భూదానము చేయుట వలన ఆగ్రామాధికారి వారి ముందు వెనక తరములువారు, నరకము నుండి విముక్తిపొందిరి.

## రెండవరోజుకథ

(ఉప్పు, వస్త్రము, ఆవు, రత్నములు)

**గోదానమహిమ** (సంక్షిప్తముగ)

ఓ భీష్మా, పూర్వము కల్యాణకటకమును వరేణ్యుడమ రాజు పరిపాలించు సమయములో తుంగభద్ర పుష్కరములు వచ్చినవి. మహారాజుగారు సపరివారముగా తుంగభద్రనదిలో పుష్కరస్నానమొనరించి నిర్దేశించిన దానములతోబాటు ఒక పండితునికి పాదప్రక్షాళనాది కృత్యములనంతరము గోదానము చేసెను. గోవుతోబాటు

కుడితికి గంగాళము, చెంబు సంవత్సరమునకు సరిపడు గడ్డి, ధాన్యము గూడ యిచ్చెను, అదేసమయములోదెబ్బతిని కొనప్రాణములతో యున్నపావురము మహారాజుగారి ఒడిలో వ్రాలెను. మహారాజుగారు పళ్ళెములో "గోదానం తుభ్యమహం సంప్రదదేనమ్మ'' అని వదలిననీరును పావురము నోటిలో పోయుచూ, పాదప్రక్షాళనమొనర్చిన నీటితో పావురమును కడిగి సేద తీర్చెను'' జాతస్యహిధ్రువోమృత్యుః సృష్టిలోనియదార్ధము, మహారాజుగారి చేతులలోనే పావురముదేహముచాలించెను. పావురము యాతనా శరీరమును యమకింకరులు తీసుకొనివెళ్ళుచుండగా, గోలోక దూతలు వారిని ఎదిరించి పావురము యాతనాశరీరమును తమలోకమునకు తీసుకొని వెళ్ళెను. పావురము గతజన్మలో ఒక స్త్రీగా జన్మించి అధర్మవృత్తితో అనేక పాపములొనర్చి దేహానంతరము నరకములో కొన్ని సంవత్సరములు వివిధరకముల నరకములనుభవించి పావురముగా జన్మబొంది, తుంగభద్రపుష్కర సమయాములో గోదానము కొరకు వదలిన నీరు తాగి, పాదప్రక్షాళన నీటితో శరీరము తడిసినందున ఉత్తమగతి బొందెను. "గవామంగేషు తిష్టన్తి భువనానిచతుర్దశ" గోవు శరీరములో పదునాలుగు లోకములు సుప్రతిష్టింపబడినవి.

## 3వ రోజు కధ

(బెల్లము, కూరలు, గుర్రము, ఫలములు)

**ఫలదాన మహిమ** (పండ్లు)

శ్రీ నారద మహర్షి భీష్ముల వారితో ఫలదాన మహిమనువినిపించెను.

పూర్వము భద్రముఖుడను బ్రాహ్మణుడుగలడు. సత్యముపలుకుచూ సనాతనధార్మిక ప్రవృత్తితో కాలము గడుపు చుండెను. ఒకసారి తుంగభద్ర పుష్కరముల 3వ రోజు విధివిధానముగా చింతామణి అనుపేరుగల బ్రాహ్మణునికి గుమ్మడి పండ్లు దానము చేసెను. అనంతరము సమారాధనలో భోజన సందర్భమున గుమ్మడి పండ్లు కూర చేసి వడ్డించిరి. ఒక బ్రాహ్మణుడు రుచిగా యున్నదని గుమ్మడిపండు కూర అమితముగా తిని చేతులు కడుగుకొను సమయమున కూరతో సహా వాంతి చేసుకొనేను.

ఆసమయమున ఒక కుక్క, వాంతిలో పడిన ఎంగిలి గుమ్మడి పండుకూర ముక్కలను తిని, దైవ యోగమున అచటనే మృతినొందెను.

వెంటనే ఆకుక్క శరీరము నుండి ఒక దివ్యకాంతి వెలువడి, గుమ్మడి పండు దాన మొనర్చిన భద్రముఖునితో, ఆర్యా, నేను మీ పూర్వీకుల తరములో 18వ పురుషుడను. ఒక అన్నసత్రమునకు అధికారిగాయుంటూ, తెలియకపొరబాటున సత్రము ద్రవ్యము గ్రహించినందు వలననేమో, ఒక వెయ్యి సంవత్సరములు నరకమనుభవించి తదుపరి ఐదువందల జన్మలు గాడిదగా, నూరు జన్మలు పురుగులుగా, నాలుగు వందలు కుక్క జన్మలుగా బొంది, నేడు నీవు చేసిన గుమ్మడి పండు దానమువలనను, ఆగుమ్మడి పండు ముక్కలు రసమును రుచిచూచినందున దివ్య దేహము నొందితినని చెప్పి స్వరలోకమునకు వెళ్ళెను.

శ్లో॥ ఫలం మనోరథపలం – పుత్రపౌత్ర ప్రవర్ధనమ్
సత్సంతాన సమృద్యర్థం, అతశ్శాంత్ణి ప్రయచ్ఛమే

ఫలం : ఫలదాతా నరోయస్తు పురంధర పురం వ్రజేత్.

## 4వ రోజు కథ

(నెయ్యి, నూనె, తేనె, పాలు)

**తిలతైలదానమహిమ** (నువ్వులనునె)

శ్రీ నారదమహర్షి, శంతనపుత్రా తిలతైలదాన మహిమ శ్రద్ధగా వినవలశినది. పూర్వ కాలమున కృష్ణమిశ్రుడను పండితుడు ఆంధ్రదేశములో తుంగభద్ర నదీతీరమున గల ఒక గ్రామములో యుంటూ, పురోహిత ధర్మము నెరవేర్చుచూ గౌరవముగా కుటుంబముగడపుకొనుచుండెను. కాలక్రమమున వయసు పెరుగుచున్నది, గానీ వీరికి సంతానము కలగలేదు. కొన్నాళ్ళకు కృష్ణమిశ్రునికి భార్యావియోగము కలిగినది. భార్యావియోగము ఆయనకు దుర్భర జీవితముగాయున్నది.

“భార్యావియోగశ్చ వినాగ్నినాదహంతికాయమ్” అని శాస్త్రవచనము. సంతానాపేక్షబలీయముగా నున్నందున 13 సంవత్సరములు వయస్సుగలిగిన చంద్రముఖి అను పేరు గల అందమైన అమ్మాయిని వివాహము చేసుకొని, ఎక్కువ సమయము ఇంటియందు భార్యతోగడపుచూ, తనపురోహిత పనులకు “వామనుడను” సన్నిహితబందువును సహాయకునిగా యుంచుకొనెను. అనుకోకుండా ఆగ్రామములో కలరా వ్యాధి వచ్చెను. కలరాసోకి కృష్ణమిశ్రుడు కాలము చేసెను. యౌవనములో యున్న చంద్రముఖికి, తన ఇంటిలో పురోహితకార్యములలో సహాయకునిగయున్న,

యోవనములోయున్న వామనుడే అన్ని విధముల దిక్కయ్యెను, కొన్ని దినములకు వామనుడు వివాహము చేసుకొని తన భార్యతో వేరుగా కాపురముండెను. యోవనములో యున్న చంద్రముఖి వామనునివియోగము భరించలేకపోయెను. ఇంతలో తుంగభద్ర పుష్కరములు వచ్చినవి నాల్గవరోజు చంద్రముఖి వామనుని పిలిచి ప్రేమతో పాలు యిచ్చి, సమంత్రకముగా కొత్తపాత్రలో నువ్వులనూనెపోసి, దానముయిచ్చెను. దైవయోగమున కొద్ది కాలమునకే ఆమె మరణించెను. పాలు, నువ్వుల నూనె దాన మహిమచే దేవదూతలు, యమ కింకరులను దిక్కరించి స్వర్గలోకమునకు చంద్రముఖి సూక్ష్మ శరీరమును (యాతన) తీసుకొని వెళ్ళిరి.

శో॥ తిలతైల సముద్భూతం, సర్వారిష్ట నివారణం
తుష్టిదం, బలదం యస్మాదత శ్శాంత్ణి ప్రయచ్ఛమే

ఫలం : తైలదాతా నరోయస్తు నరకంనైవ పశ్యతి

## 5వ రోజుకథ

(శకటము, వృషభము, మహిషము, హలము)

**వృషభదానమహిమ** (సంక్షిప్తముగ)

నైమిశారణ్యములో రోమహర్షణుని కుమారుడైన సూతమహర్షిని శౌనకాది మహర్షులు అర్ఘ్యపాద్యాదులతో గౌరవించినపిదప, ఓసూతమహర్షీ వృషభదానమహిమ వినిపింపమనిగోరెను. సూతమహర్షివారి కోరికనుమన్నించి, ఓశౌనకాదిమునులారా.

పూర్వము "ఛండుడు" అను రాజు కర్నాటక దేశములో సింహనగరమును రాజదానిగా చేసుకొనిపాలన చేయుచుండెను, పేరుకుతగినట్లు ఛండుడు, హంతకులు, దొంగలు, త్రాగుబోతులు, జూదరులకు ప్రాపకమిచ్చి అనేక చిత్ర, విచిత్ర హింసలతో సజ్జనులను, స్త్రీలను బాధించుచుండెను. కాలాంతరమున ఛండుడు చనిపోగా, యమకింకరులు వాని యాతనాశరీరమును రౌరవాది నరకములలోబడద్రోసిరి, వేలసంవత్సరములు గడిచినవి దైవయోగమున ఛండుని వంశములో ప్రతీపుడను పేరుగల పురుషుడు జన్నించి తన పూర్వీకుల చరిత్రలను ఆసక్తిగా తెలుసుకొనగా, "ఛండుని దుష్పరిపాలనబాధగా దోచి" అతను ఏరూపములో ఎచట యున్నను శాంతిని కలిగింప సంకల్పంచెను. అనుకోని విధముగా తుంగభద్ర పుష్కరములు వచ్చినవి 5వ రోజు సమన్త్రకముగా వృషభదానము చేసేను. వెంటనే

వృషభదానమహిమచే నరకములోయున్న ఛండుడు విముక్తి పొంది దివ్యరూపముతో కైలాసమునకేగేను.

శ్లో॥ వృషభో ధర్మ ఏవస్యాన్మహాదేవ ప్రియస్సదా
ప్రదానేన యస్యదానాం శాంతిరస్తు సదామమ

ఫలము : వృషభస్య ప్రదాతాతు కైలాసే సుఖ మాప్నుయాత్

## 6వ రోజు కధ

(ఔషధము, కర్పూరము, కస్తూరి, చందనము)

## కర్పూర దానమహిమ

అగస్త్య మహర్షి ద్వారా వశిష్ట మహర్షి కర్పూరదాన మహిమను విని, తుంగభద్రపుష్కరములో 6వ రోజు కర్పూరదానము చేసెను. ఆసమయమున అచటికి వచ్చిన శిభిచక్రవర్తి వశిష్ట మహర్షి ద్వారా కర్పూర దానమహిమను విని, ఆచరించెను.

పూర్వము తుంగభద్రనదీ తీరమున, మలయవతి అను గ్రామములో, రామ దీక్షితుడను పండితుడుగలడు. ఆపండితుడు ఒక పర్యాయము తుంగభద్ర పుష్కరములలో 6వ రోజు ఒక బ్రాహ్మణునికి విధివిధానముగా కర్పూర దానము చేసేను అనంతరము పళ్ళెములోని నీటిని బయటకు దెచ్చిచల్లగా (పాదములు కడిగిన నీరు, దత్తము చేయుచువదలిన నీరు) కొంత నీటి బింధువులు, బయట పందిరి గుంజతొర్రలో, పాముచే మ్రింగబడుచున్న చిట్టెలుక నోటియందు శరీరముపైబడెను. ఎలుక వెంటనే మరణించుటవలన విష్ణుదూతలు వచ్చి, యమకింకరులనెదిరించి ఎలుక యాతనా శరీరమును తమరథముపై పెట్టుకొని వెళ్ళిరి. ఆసమయములో విష్ణుదూత అగు విజయునితో చిట్టెలుక వినయముతో నాకీ యోగము ఎట్లు వచ్చినది నా పూర్వజన్మ వృత్తాంతము తెలిసిన తెల్పమనిగోరెను.

నీవు నాలుగు జన్మలక్రితము, మలయవతిగ్రామములో రామదీక్షితుని వంశములోని ఆడపడుచువు, చిన్నవయసులో భర్త చనిపోవుటచే పుట్టినింటిలో యుంటూ, వదినెలు, మరదళ్ళ పై లేనిపోని చాడీలు సోదరులతో చెపుచూ, రాత్రులందు శయన గృహములందున్న దంపతులను, వారి క్రీడలను రహస్యముగా చూచుచూ, గృహమందలి సుగంధద్రవ్యములు అత్తరు పన్నీరు లాంటివి దొంగిలించి ఇతరులకు రహస్యముగా ఇచ్చెడిదానవు. కాలక్రమమున దేహముచాలించి నరకములో

అనేకరకముల నరకములనుభవించి, తర్వాత ఎలుక జన్మలు బొందితివి. నేడు తుంగభద్రపుష్కరముల 6వ రోజున కర్పూరదాన సందర్భమున పాదప్రక్షాళన చేసిన నీరు, దానము కొరకు వదలిన నీరు అవసానదశలో నీనోటిలో, శరీరము పైబడినందున, నీకు యిటువంటి యోగము కలిగినదని విష్ణు దూత విజయ, ఎలుకతో చెప్పెను.

శ్లో॥ కర్పూరం రుచిరం విప్రగృహాణేమం సుపూజితం,
పుణ్యగంధపలం మేస్యా, లక్ష్మీసంప్రియతాంసదా

ఫలం : కర్పూరస్యప్రదా తాత కమాలాయ్యా పురం వ్రజేత్.

## 7వ కథ

(గృహ, పీఠ, శయ్య ఆందోళిక)

## గృహదానము

శ్రీ నారద మహర్షి త్రిలోక సంచారి ఒక పర్యాయము భూలోకములో సంచారముజేయుచు మాల్యవంత ప్రాంతమున ఒక విచిత్ర సంఘటన చూచెను.

సాయంసమయమున ఒక తాటి చెట్టు సమీపమున దివ్యవిమానము వచ్చెను. దేవదూతలు విమానము నుండి ఒక దివ్యపురుషనిదించి, అతని శిరము నడుము, శరీరము ముద్దగాచేసి, అచటగల ఒక తాటిచెట్టుతొర్రలో ఇరికించి, దేవదూతలు విమానము పై ఎక్కివెళ్ళిరి, తిరిగి సుర్యోదయ సమయములో దివ్యవిమానము అచటదిగెను. అందున్న

దేవదూతలు, తాటి చెట్టు తొర్రలో యిరికించిన దేహము ముద్దను బయటకులాగి అమృతరసం చిలికించిరి. ఆశ్చర్యము! ముద్దగా యున్న ఆదేహము దివ్య పురుషునిగా మారెను, తిరిగి విమానములోనికి వెళ్ళి బయలుదేరు సమయములో నారద మహర్షి అచటికి వచ్చెను, దూతలు, దివ్యపురుషుడు నారదమహర్షికి నమస్కారములు చేసిరి. అప్పుడు నారదమహర్షి రాత్రి సంఘటన, ఉదయము జరిగిన సంఘటన నేను చూచితిని, ఈ విధముగా చేయుటకు కారణమేమని దేవ దూతలనడిగెను. దేవదూతలు ఇట్లు చెప్పిరి ఈ దివ్యపురుషుడు భూలోకములో విశ్వావసు మహారాజు సత్యవాక్పరిపాలకుడు, జితేంద్రియుడు నిరంతరదానధర్మశీలి, శ్రీ దత్తాత్రేయమహర్షి

శిష్యుడు, అన్నిదానములు చేసినప్పటికి గృహదానమెవ్వరికి చేయ ఆసక్తిచూపలేదు. కాలక్రమేన అతనుగతించి స్వర్గలోకములో అన్ని సుఖములు అనుభవించుచు గృహాదానలేమిచే స్వర్గమందు శయనించుటకు అవకాశము లేనందున మీ విధముగ జేయుచుంటిమి అని దేవదూతలు మహర్షితోచెప్పి, దివ్యపురుషునితో విమానములో వెళ్ళిరి.

లోకోపకారపారీణులగు నారదమహర్షి, విశ్వావసు మహారాజువంశములో 16వ పురుషుడైన చంద్రచూడ నరేంద్రుని దగ్గరకు వెళ్ళితాను చూచిన వృత్తాంతము చెప్పి, తుంగభద్రపుష్కరములలో 7వ రోజు విశ్వావసు మహారాజు పేర గృహదానము జేయుంచెను. ఈ గృహదానమహిమవలన విశ్వావసు మహారాజు రాత్రియందు స్వర్గములో యధేచ్ఛగానుండెను.

శ్లో॥ దేవాధీనాం నివాసంత్వం, ప్రాణినాంశరణంతథా
తథామేశ్రమ విశ్రాంత్యై, గృహంసోపస్కరంభవ
ఫలం : గృహందాతా తు యోమర్త్యో దీర్ఘాయుర్జాయతే ధృవం.

## 8వ కథ

(గంధము, పువ్వులు, దుంపలు, అల్లము)

**ఆర్ద్రకదానమహిమ** (అల్లము)

కైలాసాధిపతి తన అర్ధాంగియగు పార్వతి మరియు వీరభద్ర భద్రకాళి దంపతులకు వినిపించిన ఆర్ద్రకదాన ఫలము. పూర్వము దండకారణ్యప్రాంతమున శృంగబేరమను గ్రామములో భద్రవతి యను వనితగలదు. ఆవనిత తన జీవితమంతయు చెడునడతతో విహరించెను. పుణ్యవశమున తుంగభద్రనది పుష్కరములో 8వ రోజు అనారోగ్యముతో యున్న ఒక యాత్రికునికి వైద్యనిమిత్తము అల్లముదానము చేసేను. దైవయోగమున కొద్దికాలమునకే ఆవనిత కాల ధర్మము నొందెను. అల్లముదానము చేసినందున ఆవనిత గంధర్వలోకముబొందెను.

శ్లో॥ ఆర్ద్రకం సర్వరోగాణాం, ఔషధం రుచివర్ణనం
తస్యదానేన మే నిత్యం, ఆరోగ్యం సుఖ వర్ధనమ్
ఫలం : ఆర్ద్రకం యోనరోదద్యాద్గాంధర్వం లోకమాప్నుయాత్.

## 9వ కథ

(శ్రాద్ధము, పిండప్రదానము, దాసీ, కన్యాదానము)

**పిండప్రదానమహిమ** (సంక్షిప్తము)

పూర్వము సుతపుడను మహర్షివద్ద కపింజల మహర్షి కుమారులు నలుగురు విద్యాభ్యాసము చేయుచుండిరి. విద్యాభ్యాస కాలములో ద్వాదశ వర్ష క్షామము ఏర్పడి పశుపక్ష్యాదులు, గోవులుసైతము ఆహారము, నీరు లేక వరుసగా ప్రాణములు పోగొట్టుకొనుచున్నవి. చివరకు సూతపమహర్షి ఆశ్రమములో సోమధేనువులలో ఒక్కగోవు మాత్రము చిక్కి, శల్యావస్థలో, అవసాన దశకు చేరినది సుతప మహర్షి శిష్యులు నలుగురు హోమమునకు క్షీరము నిచ్చే ఆగోవును మోసుకొని ఎచటనైనా గడ్డిగలచోటకు తీసుకొని పోయివచ్చుచుండిరి. అనుకోని విధముగా, తుంగభద్రపుష్కరముల 9వ రోజు అడవిలో ఆగోవు కొస ప్రాణములో యున్న సమయములో ఆపద్ధర్మముగా ఆనలుగురు సోదరులు (శిష్యులు) ఆగోవు మాంసముతో పితృదేవతల ప్రీతిగా విశ్వదేవతల ప్రీతిగా శాస్త్రీయముగా శ్రాద్ధము నిర్వహించిరి. (వారేకర్త భోక్తలుగా) తాము చేసిన పని మహాపాతకమని పశ్చాత్తాపముతో గూడిన వారై గురువుగారి యొద్దకు వెళ్ళిగోవుమరణించినదని సంస్కారము చేసి వచ్చుచుంటిమని బొంకిరి. కాల చక్రములో కొంతకాలమునకు ఆనలుగురుసోదరులు కాల ధర్మము బొందిరి.

**ఆనలుగురొనర్చిన పాతకమునకు వారు**

1. దశార్ణ దేశములో 7జన్మలు కిరాతులుగా బుట్టి, లోకహితార్థముగా పిండ ప్రదానము చేసినందున పూర్వజ్ఞానస్మృతితో ధర్మబద్ధముగా జీవితముగడిపిరి.
2. అనంతరము కాలాంజన పర్వతమందు జింకలుగా పుట్టిరి. పిండప్రదానమహిమవలన పూర్వజ్ఞాన స్మృతితో ధర్మమార్గములోచరించిరి.
3. అనంతరము శరద్వీపమందు చక్రవాక పక్షులుగాబట్టిరి. ధర్మమార్గముతో పూర్వజ్ఞానము పెంపొందెను.
4. మరుజన్మలో మానససరోవరములో హంసలుగా జన్మించిరి. ఆజన్మలో ఒక గంధర్వ రాజు తన మంత్రి, పండితులతో స్నానము కొరకు అచటికివచ్చెను వారిని చూచి హంసలు నాలుగు ఒకరు రాజుగాను, మరియెకరు మంత్రిగాను,

మరొక ఇద్దరు పురోహితులగాను జన్మబొందవలెనని తలచిరి.

5. వారుతలచినవిధముగా ఆహంసలు నాలుగు రాజు మంత్రి పండితులుగా కురుక్షేత్రమందు జన్మబొందిరి. పూర్వజన్మస్మృతి చేనల్వురు ధర్మపథమునందే నడచుచుండిరి. పండితులిద్దరు నిష్కామ్యస్థితిలో బ్రహ్మైక్యము బొందువేళ, ఒక బ్రాహ్మణుడువచ్చి తనవివాహార్ధము సహాయము చేయుమనిగోరెను. ఇద్దరు పండితులు తమలో, రాజు, మంత్రి, జన్మలలో యున్న తమసోదరులకు బ్రహ్మైక్యమునకు ఆసన్నమయినదని గుర్తు చేయుటకై తమగత జన్మల గురించి ఒక శ్లోకము వ్రాశి యాచకబ్రాహ్మణునకు యిచ్చి రాజు గారికి ఇవ్వవలశినది, నీకోరిక తీర్చగలరనిరి.

శ్లో॥ "సప్తవ్యాధారశార్ణేషు, మృగాః కాలాంజనేగిరౌ
చక్ర వాకాశ్శరద్వీపే, హంసాస్సరసిమానసే
యేస్మిన్ జాతా కురుక్షేత్రే, బ్రాహ్మణావేదపారగాః
ప్రస్థితా దీర్ఘమధ్వానం, యూయంతేభ్యోవశీదతి" **(శివపురాణము ఉమాసంహిత 41,42 అధ్యా)**

రాజుగారు యీ శ్లోకము చదివి, మంత్రిగారి కివ్వగా వారు చదివి ముందు ఆబ్రాహ్మణుని కోర్కెతీర్చి, అర్హులైన వారికి రాజ్యపాలన బాధ్యతలు అప్పగించి, రాజు, మంత్రి, గూడా బ్రహ్మైక్యముబొందిరి.

పిండప్రదానమహిమవలన పూర్వజన్మస్మృతి, ఉత్తమజన్మలు, చివరకు బ్రహ్మైక్యము బొందగలరు.

## 10వ రోజు

(ప్రతిమలదానము, శాకము, సాలగ్రామము, పుస్తకదానము)

లక్ష్మీ, గౌరి, సరస్వతి, తుంగభద్ర రూపప్రతిమలు (లేదా) విగ్రహములు విగ్రహములకు షోడశోప చారపూజలొనర్చి దానము చేయవలయును.

(తుంగభద్రపుష్కర పూజావిధానము చూడుము)

## సాలగ్రామదానమహిమ

వశిష్ట మహర్షి జనకమహారాజు గారికి వినిపించిన విషయము

సాలగ్రామము శ్రీమహా విష్ణు స్వరూపము – శ్రీహరి వజ్రకీటమను నామముతో

సాలగ్రామములలో వివిధ చిహ్నములలో యుండును, సాలగ్రామములలో కొన్ని రకములు

1) సంతాన గోపాలము 2) నారశింహము 3) మత్స్యము 4) కూర్మము 5) వరాహము 6) శ్రీధరము 7) షట్చక్రసీతారామము 8) లక్ష్మీనారాయణము 9) రఘునాధము 9) వామనము 10) దామోదరము 11) రణరామము 12) రాజరాజేశ్వరము 13) మధుసూదనము 14) సుదర్శనము 15) గదాధరము 16) హయగ్రీవము 17) లక్ష్మీనారశింహము 18) వాసుదేవము 19) ప్రద్యుమ్నము 20) వాసుదేవము 21) అనిరుద్ధము 22) సంకర్షణము మొదలగు రకములు గలవు.

తుంగభద్రనదీ తీరమున ఒక దురాచారుడు దుర్మార్గ వృత్తితో ద్రవ్యము సంపాదించుచుండెను. ఒకనాడు ఒక బ్రాహ్మణునికి యిచ్చిన బాకీ రాబట్టుకొనుటకు వెళ్ళెను. ఆబ్రాహ్మణుడు ఒక నెల రోజులలో తప్పక యిచ్చెదను అని వేడుకొనెను. అయినను ఆదుర్మార్గుడు ఆబ్రాహ్మణునితన్ని తన చేతియందుగల కత్తితో ఝుళిపించెను, దురదృష్టవశాత్తు ఆకత్తి తగిలి ఆబ్రాహ్మణుడు అచటనే చనిపోయెను. ఆ సమయములో అచట ఎవరు లేనందున ఆదుర్మార్గుడు ఇంటికి వెళ్ళి నిర్భయముగా తిరుగుచు కొన్నాళ్ళకు చనిపోయెను. అనంతరము యమదూతలు అతని యాతనా శరీరమును వివిధ రకముల నరక కుండలములలో ద్రోసిరి. కాగుచున్న సీసములో, కాగుచున్న నూనెలో, కాలుచున్న స్తంభమునకట్టుట అసిపత్రనములోపడవేయుట (ఆకులు వలె కత్తులు గల నరకము) మొదలగునవి.

ఆదుర్మార్గుని కుమారుడు ధర్మవీరుడు ధర్మపరుడై మంచి పేరు తెచ్చుకొను చుండెను. ఒక సారి నారద మహర్షి అచటికి వచ్చి ధర్మ వీరునితో మీ తండ్రి నరకలోకములో బాధపడు చున్నాడు గాన వెంటనే సాలగ్రామము దానము చేయవలసినది.

"సాలగ్రామ శిలాదానం కురుత్వం మావిలంబితమ్"

విధి వక్రించింది, ధర్మవీరుడు సాలగ్రామశిలాదానములో ఏమున్నది. "నభోజ్యం నచ భక్షణం" తినే పదార్ధముగాదు "శిలాదానం వృధామన్యే" సాలగ్రమశిలాదానము వ్యర్ధము అనినారదులవారితో చెప్పెను. కొంతకాలమునకు ధర్మ వీరుడు కాలధర్మమునొంది, నారదమహర్షి మాట విననందున, సాలగ్రామదానమును

దూషించినందున, నరకమందు అనేక బాధలు పడి తర్వాత మూడుసార్లు పులి జన్మగాను, మూడుసార్లు కోతిగాను, ఐదుసార్లు ఎద్దుజన్మ, పదిసార్లు స్త్రీగా జన్మించి గత భర్తయైవైధవ్యముబొందెను. అనంతరము ఒక బ్రాహ్మణ పండితునికి కుమార్తెగా జన్మించి, వివాహ వేదికపై వివాహము అయిన వెంటనే భర్తచనిపోయెను. ఆ ఆమ్మాయి తండ్రి ఇష్టదైవమును తలచుకొని "దివ్యదృష్టాతయాకృతం"

దివ్యదృష్టితో సాలగ్రామశిలాదానమును దూషించినందున ఇట్లు జరిగినదని తెలుసుకొని వెంటనే ఆ అమ్మాయితో సాలగ్రామ శిలా దానము చేయించెను. ఆ మహిమ వలన వివాహ వేదిక పై చనిపోయిన భర్త బ్రతికెను ఈ సాలగ్రామ దానమువలన నరకములో యున్న ధర్మవీరుని తండ్రిగూడా ముక్తిబొందెను.

శ్లో॥ సాల గ్రామ శిలా చక్రే భువనాని చతుర్దశ
యస్మాత్తస్మాశ్చివం మేస్యా దతశ్యాంతింప్రయచ్ఛమే॥

ఫలం : సర్వపాప ప్రశమనం, ప్రాయశ్చిత్తం జగత్రయే
సాలగ్రామ శిలాదానాత్పరం నాస్తి నసంశయః

## 11వ రోజు

(ఏనుగు, గుర్రము, రధము, దాసి)

ఫలం : గజాశ్వరథ దానం దాసీదానం విశేషతః
దానం కృత్వాతు ధర్మాత్మా రాజరాజో భవిష్యతి

## 12వ రోజు

(నూగులు, మేక, షోడశదానములు)

ఫలం : తిలదానేన మహాపాపం వ్యపోహతు

1) దానము ఇవ్వవలసిన సమయములో యిచ్చిన నూరు రెట్లు ఫలము కలుగును.
2) ఇచ్చెదనని చెప్పినపుడు, తాను అనుకున్న ద్రవ్యమును ఇయ్యవలయును.
3) ఇచ్చెదనని చెప్పి మరునాడు యిచ్చువాడు అనుకున్న ద్రవ్యమునకు రెట్టింపు యియ్యవలయును.
4) ఇచ్చెదనని మూడవ రోజు యిచ్చువాడు మూడురెట్లు అధికముగా ఇవ్వవలయును.

## కొన్ని సంభాషణ వాక్యములు

## తెలుగు - కన్నడము(క) తమిళము(త) మరాటి(మ) హింది (హి)

**1. తమది ఏ ఊరు?**

క నిమ్మదు యావూరు

త వుంగలది ఎందుఊర్

మ అప్లాచ కాంచ్గావ్

హి ఆప్కా క్యాగావ్హై

**2. ఇది ఏ ఊరు?**

క ఇదు యా ఊరు

త ఇది ఎంద ఊర్

మ ఏ కంచేగావ్

హి యహ్క్యాగావ్హై

**3. దేవాలయము ఎంత దూరమునయున్నది**

క గుడిఎస్టు దూరాఇదే

త కోవిల్ ఎవళోదూరత్లో ఇరుక్

మ హిక్కడే హసూంకవ్ దెదూర్హైమందిర్

హి మందిర్కిత్నా దూర్హై

**4. దేవాలయమునకు దారి ఏది?**

క గుడిగె దారి యావద్

త కోవిల్కి ఎందావళియాపోనం

మ మందిర్లాకంచబా జూలవాట్హై

హి మందిర్కా జానేకేలియే రాస్తాక్యాహై

**5. స్వామి దర్శనము ఎప్పుడగును?**

క దేవుర దర్శనఎవాగా ఆ గుత్తరే

త పెరుమాళ్ దర్శన్ ఎప్పో

మ కంవ్వా భగవాన్ సే దర్శన్ హోతే

హి భగవాన్ కాదర్శన్కబ్హోగా

**6. ఇప్పుడు టైమెంత?**

క ఇవాగ టైమ్ ఎస్టు

త మణిఎవలో

మ అథాకెత్తి ఘంటావాసులా

హి అబ్‌కిత్ నే బజేహై

**7. స్నానమునకు నది గలదా?**

క స్నానాగే నది ఇదేనా

త కుళికర్త్‌కి నది ఇరిక్క

మ హికడ్కాస్నానాలానదీహైకాత్

హి క్యావహానే కేలియే నదిహై యూతలాబ్‌హై

**8. యుండటానికి ఇక్కడ ఎలాగుంటుంది?**

క ఇల్లేనాద్రు ఇరువక్కే సౌకర్యగళ్ ఇవేనా

త తంగర్త్‌కి ఇఙ్గా ఎప్పిడిఇరుక్కం

**9. సత్రము ఎంత దూరములోయున్నది?**

క సత్ర ఎస్టు దూరఇదే

త లాడ్జి ఎవళో దూరత్‌లోఇరుక్

మ సత్రయక్కడె హసుంకౌడా దూర్‌హై

హి ముసాఫిర్ ఖావాకిత్‌నేదూర్‌పర్ హై

**10. బండికి బాడుగఎంత?**

క ఇల్లి ఆటోగేదుడ్డు ఎస్ట్ తొగళుతారే

త వండికి వాడగై ఎవళో

మ గాడీ చకిరాయ్ కౌడా

హి గాడీకాకిరాయ్‌కితనా హై

**11. బియ్యము పప్పులు, అంగడి ఎక్కడ యున్నది?**

క అక్కి- బేళెఅంగడి ఎల్లిసి గుత్తరె

త మళ్ళిగ కడై ఎంగైరుకుం

మ తాందల్, దాంత్ వగైరాచ దుకాణకుట్టా హై

హి చావల్, డాల్ బేచ్ నేదుకాన్‌కహా హై

**12. కూరలు పెరుగు ఎక్కడ అమ్ముతారు ?**

క  తర్కారి–మసురు ఎల్లిసి గుత్తరే

త  కాయగరి–తైర్ఎంగవిప్పాంగ

మ  తర్నారి, థెకుట్టామిల్తే

హి  తర్కారియా, జార్దహీకహా మిల్ తీహై

**13. వెల ఎంత?**

క  బెలె ఎస్టు

త  కాసు ఎవళో

మ  కౌడమోలు హై

హి  దామ్కిత్నా హై

**14. సత్రములో ఎన్ని దినములుండచ్చును?**

క  సత్రదల్లి ఎస్టుదిన ఇరబహుదు

త  సత్రత్లో ఎవళోనాళ్ ఇరుక్కళం

మ  యే చరిత్ర మాందికెత్తె దివసు రాయలాహోయిలా

హి  ఇస్ముఫాసిర్ ఖావామే కిత్నే దిన్ తక్ టహార్, గున్తేహ

**15. ఈ క్షేత్రములో చూడవలసిన ప్రదేశములు విదేషములేవి?**

క  ఈ క్షేత్రదల్లినోడ తగ్గ ముఖ్యవాద ప్రదేశగళు ఇవేనా?

త  ఇంద్రక్షేత్రత్తిల్ పాక వేండియ ప్రదేశంగళ్ సోళ్ళుంగా

మ  ఎక్షేత్రమాంది గేనా విశేష హై

హి  ఇస్క్షేత్మే దేశ్నే

**16. దగ్గరలో చూడవలసిన ముఖ్యప్రదేశములు గలవా?**

క  సమీపదల్లి ఏనాదరుముఖ్య ప్రదేశగళు ఇవేనా

త  ఇంగ కిట్టఇరకవేండియక్షేత్రంగళ్ ఇరుక్క

మ  అజూబాజుమాందె ఇక్కడ ముఖ్యబగా బెజీజ్కాయ్ హై

హి  క్యాఅప్పాస్ మేదేఖ్నే లాయక్ ముఖ్యప్రదేశ్ హై

**17. తమ అడ్రస్సు ఏమి?**

క  తమరిగళ అడ్రస్సుఏను

త  వుంగ అడ్రసు సొల్లుంగా

మ  అప్లబాటికావా కొంబాహై

హి  ఆప్కాపతా క్యాహై

**18. టిక్కెట్ ఎంత?**

క టిక్కెట్ ఎష్టు

త టిక్కెట్ ఎవళో

మ టికెట్పైసా కౌడా హై

హి టికెట్కా దామ్ కిత్నాహై

**19. మరుగు దొడ్డి మూత్రశాల ఎచట గలదు?**

క టాయ్‌లెట్స్ ఎల్లిఇదే

త టాయ్‌లెట్స్ ఎంగె ఇరిక్కో

మ పై కావాకుట్టా హై

హి షామిఖా కహాహై

**20. మంచి బ్రాహ్మణ బోజన హోటలు ఎచట కలదు?**

క ఇల్లి వళ్ళేయత బ్రాహ్మణ భోజన శాలె ఎలీఇదె

త నళ్ళ బ్రాహ్మణ సాపాట్ ఎంగెఇరుక్కుం

మ హిక్కడా చంగ్లా బ్రాహ్మణ: హోటల్ కహాహై

హి బ్రాహ్మణ్ కా అచ్ఛాభోజన హోటల్ కహాహై

**21. భోజనము ఖరీదెంత?**

క ఊటద ఖరీదు ఎష్టు

త సాపాటు ఎవళో

మ ఏక్‌వేళా భాతాలాకాయ్‌గెతో హోటల్‌లామాంది

హి భోజన్‌కే పేదేతే హై

**22. పది రూపాయలకు చిల్లర ఇవ్వండి**

క హత్ రూపాయగే చిల్లరే కొడి

త పత్ రూపాకి ఛేంజి కుడుంగో

మ దస్ రూపాయచా చిల్లదయా

హి దస్‌రూపియే కాచిల్లర్ దీజీయేత

**23. బస్‌స్టాండ్‌కు దారి ఏది ?**

క బస్‌స్టాండిగె దారిఎల్లి (యావుదు)

త బస్‌స్టాప్ (స్టాండ్) వళి ఎప్పిడి

మ బస్‌స్టాండ్‌లాకంచ బాజూదావాటే

హి బస్‌స్టాండ్‌కారాస్తాకహాహై

**24. ఇచటికి ఎన్ని కిలోమీటర్ల దూరముండును ?**

క ఇల్లిగే ఎస్టు కిలోమీటర్ దూరాఇదే

త ఇంగరెంది ఎవళో దూరం ఇరుక్కుం

మ ఇక్కడారావుకెత్తి కిలోమీటర్ హై

హి గావ్‌యహాసే కిత్‌నే, కిలోమీటర్ దూర్‌పర్ హై

**25. అచటికి బస్సులు గలవా ?**

క అల్లిగే బస్‌గళు ఇదేనా

త అంగబస్ ఇరుక్కుమా

మ తిక్కెడె మోటార్‌హై క్యా

హి క్యావహా మోటార్‌గాడీ హై

26. దేవాలయములో ప్రసాదము అమ్మెదరా? ఇస్తారా..?

క కోవెళ్ళో ప్రసాదం విప్పాంగళా కుఉప్పాంగళా

త గుడి ఎల్లి ప్రసాదవన్ను మారుత్తా రా ఉచితావాగి కొడుత్తారా

మ మందిర మాంది ప్రసాద్ విక్తోయి కాయ్

హి క్యామందిర్ మే ప్రసాద్ బేచేమీ హై

# కొన్ని చిన్నపదములు

| తెలుగు | కన్నడము | తమిళము | ఇంగ్లీషు | మహా | హిందీ |
|---|---|---|---|---|---|
| టెంకాయ | తింగినకాయ | తీంగ | Cocount | నారెల్ | నారెల్ |
| కర్పూరము | కర్పూర | కర్పూరమ్ | Carphor | కాపుల్ | కపూర్ |
| అగరుబత్తి | ఊదుకడ్డి | పూతుబత్తు | Agarbatti | ఊదృత్తి | అగర్‌బత్తి |
| దేవాలయము | గుడి | కోవెళ్ | Temple | మందిర్ | దేవతో |
| పూలమాల | హూవినమాలె | పుష్పమాలై | Flower Garlands | పూలాచాహోర్ | పూల్‌కాహార్ |
| దుకాణము | అంగడి | కడై | Provision Shop | దుఖాన్ | దుఖాన్ |
| విస్తరి | విస్తఎళె | ఎళై | Leaf | పల్‌తా | పత్‌తా |
| వక్క | అడికె | పాకు | Nut | సూపరి | సూపరి |
| తమలపాకు | విళెదళె | వెత్తులై | Betal Leaf | పాన్ | పాన్ |
| ఆవాలు | సాస్వి | కడుగు | Muster Seeds | రాయి | రాయి |
| ఉప్పు | ఉప్పు | ఉప్ | Salt | మిట | నమ్మక |
| అన్నము | అన్న | సాదం | Rice | భాత్ | భాన్ |
| పప్పు | తవ్వె | పరుప్ | Dall | దాల్ | దాల్ |
| పెరుగు | మసురు | తైర్ | Curd | ధమి | వూద్ |
| పొయ్యి | వొలె | అగుప్ | Stove | చూలో | చుల్లా |
| చీపురు | కసబారిగె | తొడపం | Broom | కొరొసాని | ఝుండు |
| బియ్యం | అక్కి | అరిశి | Rice | తొందొళ | చావల్ |
| గోధుమపిండి | గోదిహిట్ | గోదుమమావు | Wheat Flovr | కనిక్ | గేహుకా |
| కందిపప్పు | కడలెబిళె | తోరంపరుప్ | Mayen | తురుచిదాత్ | చావల్ |
| మిర్చి | వణామెణసినకామి | ముళగ | Chillies | మిర్చి | మిర్చా |
| మిరియాలు | మెణసు | మిశగ్ | Pepper | మిరి | కాలిమిర్చి |

| | | | | | |
|---|---|---|---|---|---|
| చింతపండు | హుణిశెహన్ను | పుళి | Tamarind | చించ్ | అంలి |
| పాలు | హాలు | పాల్ | Milk | దూద్ | ధూద్ |
| బెల్లము | బెల్ల | వెల్లం | Jaggery | గూడ్ | గూడ్ |
| కారము | కార | కారం | Chilly Powder | టిక్కెట్ | ఫ్యారు |
| అగ్గిపెట్టి | బెంకిపట్న | తీపెట్టి | Match Box | అగ్గిపెట్టె | అశోక్‌పేటీ |
| మంచిత్రాగునీరు | కుడియవనీరు | కుడినీర్ | Fresh Drinking Water | పాని | విరాపాని |
| నెయ్యి | తుప్ప | నెయ్యి | Ghee | తూప | ఘుడీ |
| పంచదార | సక్కరై | చక్కెరై | Sugar | శాకర్ | షకర్ |
| మజ్జిగ | మజ్జిగె | మోర్ | Butter Milk | తాక | ఛాచి |
| కూరలు | తర్కారి | కాయగిరె | Vegatables | తర్కారి | తర్కారి |
| ఆకుకూర | సొప్పు | కీరై | Leaf Vegetables | – | – |
| ఔషధము | ఔషధగళు | మరంద్ | Medician | ఔషథ్ | దనా |
| కొండ | గుట్ట | మలై | Hill | డంగర్ | పహడ్ |
| తాళము | బీగ | పూట్ | Lock | కిలువ్ | భోపుత్ |
| తాళముచెవి | బీగద్దకై | సావి | Lock | – | – |
| బండి | గాడి | వండి | Cartcar | గాది | గాడీ |
| బాడుగ | బాడిగె | వాడగై | Hire | బాడెచిగాడి | ఖాడా |
| మార్కెట్ | తర్కారి మార్కెట్ | మార్కెట్ | Market | మండమి | మార్కెట్ |
| సముద్రము | సముద్ర | కడళ్ | Sea | సముద్ర | ద్యా |
| నది | నది | నడె | River | నది | నద్దీ |
| కాలువ | కాలురె | ఏరి | Canal | – | – |
| దోమ | సొళ్లై | కోసు | Mosquto | – | మచ్చర్ |
| నిమ్మకాయ | నిలబేవాన్ను | ఎళిమిచ్చఫల్ | Lemon | లింబుఫల్ | లీమూ |

| | | | | | |
|---|---|---|---|---|---|
| దానిమ్మ | దాళింబేహన్ను | మాదులు | | – | – |
| మామిడి | మామిణాహన్నే | మాం/మాంగ పచ్చి | | – | – |
| సపోట | సపోటాహన్ను | సపోట్ | | – | – |
| నేరుడు | | నావల్ | | – | – |
| జామపండు | జామ్‌హన్ను | బయ్యు | | – | – |
| బత్తాయి | మసంబెహన్ను | సాత్‌కుడె | | – | – |
| ద్రాక్ష | ద్రాక్ష | ద్రాక్ష | Grape | – | – |
| ఆపిల్ | సేబుహన్ను | కాళఫలం | Apple | ఆపిల్ | ఆపిల్ |
| అరటిపండు | బాళెహన్ను | హై | | – | – |
| ధనియాలు | | ధనియ | Correal | దని | దనియా |
| ఇంగువ | హిరిగె | పెమంగాలు | Agabotable | హింగ్ | హీంగ్ |
| అల్లము | అల్లం | ఇండి | Ginger | ఆలో | అద్రక్ |
| సున్నము | షుణ్ణ | సున్నాంబ్ | Chuman | చూనా | చున్నా |
| పొట్లకాయ | | పొట్లంగ | Snake Guard | పొడూడో | చిచ్చి |
| దోసకాయ | సౌత్‌కామ్ | వెల్లిరిక | Cucumber | భీభడ | కింకిడి |
| వంకాయ | బదనేకాయ | కత్రాగ | Bringal | వాంగు | బయగన్ |
| పులుసు | హుళి | సాంబార్ | Bhaat | పారు | ఖట్టా |
| చారు | సారు | రసం | Peparter | పారు | చార్ |
| తలనొప్పి | తలెనొవ్వు | తలవలి | Head-ache | కొదుఃఖ | సిర్కాదర్‌ద్ |
| పాలవాడు | హాలినవను | పాలుకుడికిరవన్ | Milk Man | గౌవళి | దూద్‌వాలా |
| చరిత్ర | ఇల్లియచలితే ఏను | ఇందక్షేత్రతోవా మహాత్యము | History | – | – |
| వెల/ఖరీదు | బెలెఎస్టు | కాస్లు ఎవళో | Price | భావు | కీమత్ |
| శనగపప్పులు | కడలిజళె | వర్తకడల్ | Redgrowm | చనాగ | – |

| | | | | | |
|---|---|---|---|---|---|
| వేరుశనగలు | శేంగ | వేరుకడల్ | Redgrown | చణా | – |
| మినపపప్పు | ఉద్దినబేళె | ఉళుంద్ | Blackgrown | ముగాదాల్ | – |
| పెసరపప్పు | హెసరబెళె | పైత్తంపరుక్కు | Greengrown | ముగాబాదాల్ | – |

## అంకెలు (Numbers)

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 | బంతు | వంద్రు/ఒన్ను | One | ఏక్ | తుక్ |
| 2 | ఎరడు | రెండు | Two | దోన్ | దో |
| 3 | మూరు | మూను | Three | తీన్ | తీన్ |
| 4 | నాలక్కు | నాలు | Four | చారో | చార్ |
| 5 | ఐదు | అంజ్ | Five | పాచో | పాంచ్ |
| 6 | ఆరు | ఆర్ | Six | సహో | సై |
| 7 | ఏళ్ళు | పడ్ | Seven | సాతో | సాత్ |
| 8 | ఎంటు | ఎట్ | Eight | ఆటో | ఆట్ |
| 9 | ఒంబత్తు | ఒంబోద్ | Nine | నౌ | నౌ |
| 10 | హత్తు | పతో | Ten | దాహ | దస్ |
| 11 | హన్నొందు | పదువన్ | Eleven | | |
| 20 | ఎరవత్తు | ఇరువదు | Twenty | | |
| 30 | ముప్వత్తు | ముప్పదు | Thirty | | |
| 40 | నలవత్తు | నార్పదు | Fourty | | |
| 50 | ఐవత్తు | ఐబదు | Fifty | | |
| 60 | అరవత్తు | అరుబదు | Sixty | | |
| 70 | ఎప్పత్తు | ఎషుబదు | Seventy | | |
| 80 | ఎంబత్తు | ఎణ్బదు | Eighty | | |
| 90 | తొంబత్తు | తొణనూరు | Ninty | | |
| 100 | నూరు | అమిరమ్ | Hundred | | |

# శ్రీ సనాతన ధార్మిక సంఘ ప్రచారకులు

| | |
|---|---|
| శ్రీ ఉప్పగుండూరు సుబ్రహ్మణ్యము శర్మ | ప్రకాశం జిల్లా. |
| శ్రీ అన్నమరాజు వేంకట లక్ష్మీనరసింహారావు శర్మ | ప్రకాశం జిల్లా. |
| శ్రీ కప్పగన్తు జయరామయ్య శర్మ | ప్రకాశం జిల్లా. |
| శ్రీ కలువకొలను చంద్రశేఖర్ శర్మ | ప్రకాశం జిల్లా. |
| శ్రీ ఓరుగంటి వెంకట రమణయ్య శర్మ | ప్రకాశం జిల్లా. |
| శ్రీ జిల్లెళ్ల రఘునాథ శర్మ | ప్రకాశం జిల్లా |
| శ్రీ కలువకొలను వేంకట నాగరాజ శర్మ | ప్రకాశం జిల్లా. |
| శ్రీ స్వయంపాకుల ఉపేంద్ర శర్మ | నెల్లూరు జిల్లా. |
| శ్రీ ఇసుకపల్లి కామేశ్వరప్రసాద శర్మ | నెల్లూరు జిల్లా. |
| శ్రీ రెంటచింతల క్రిష్ణమూర్తి శాస్త్రి | చిత్తూరు జిల్లా. |
| శ్రీ మద్దులపల్లి మల్లిఖార్జున శర్మ | కర్నూలు జిల్లా. |
| శ్రీ పసుమాముల సత్యదత్త శాస్త్రి | కర్నూలు జిల్లా. |
| శ్రీ ఆవంచ నాగఫణిశర్మ | కృష్ణాజిల్లా. |
| శ్రీ బెజగం వేంకట శ్రీనివాసశర్మ | హైదరాబాద్. |
| శ్రీ బొడ్డుపల్లి క్రిష్ణమూర్తి శర్మ | హైదరాబాద్. |
| శ్రీ స్వయంపాకుల భార్గవ శర్మ | హైదరాబాద్. |
| శ్రీ స్వయంపాకుల లక్ష్మీ అరుణకాంత్ శర్మ | హైదరాబాద్. |
| శ్రీ మద్దులపల్లి దత్తాత్రేయ శాస్త్రి S/o. క్రిష్ణమూర్తి శాస్త్రి శర్మ, హైదరాబాద్. | |
| శ్రీ సూరివరపు శివరామకృష్ణావధాని శర్మ | పశ్చిమగోదావరి జిల్లా. |
| శ్రీ స్వయంపాకుల శేషఫణిశర్మ | గుంటూరు జిల్లా. |
| శ్రీ మద్దులపల్లి శ్రీనివాసశర్మ | ప్రకాశం జిల్లా. |
| శ్రీ నేలబట్ల చంద్రశేఖరశర్మ | కడప జిల్లా. |
| శ్రీ జన్నాభట్ల వీరభద్రశాస్త్రి | పశ్చిమగోదావరి జిల్లా. |
| శ్రీ వడ్డాది వీరవేంకట సత్యసాయి శర్మ | తూర్పుగోదావరి జిల్లా. |
| శ్రీ సర్వాభట్ల సూర్యనారాయణమూర్తి శర్మ | విశాఖ జిల్లా. |

# *గత 18 సంవత్సరముల నుండి సనాతన ధార్మిక సంఘము వారు నిర్వహించిన కార్యక్రమములు*

1) పద్మపురాణాంతర్గత "మాఘమహత్య ప్రవచనములు" నెలరోజులు గత 15 సంవత్సరముల నుండి నిర్వహించుచున్నాము.

2) ఉచితముగా సంధ్యావందన పుస్తకములిచ్చి అర్హులైన వారిచే అచరింపజేయుట రాష్ట్రస్థాయిలో అన్ని బ్రాహ్మణ సేవాసంఘములకు మా సంఘ ఆశయ కరపత్రములను పంపించడమైనది.

3) శ్రావణ పూర్ణిమ నాడు యజ్ఞోపవీతధారణ, రక్షాబంధన కార్యక్రమము నిర్వహించుట.

4) లోకరక్షణార్థము అనావృష్ఠి నివారణార్థము సంస్కృత విరాట పర్వపారాయణములు నిర్వహించుచున్నాము.

5) శ్రీ కార్తిక మహోత్మ్య ప్రవచనములు నెలరోజులు గత 18 సంవత్సరము నుండి నిర్వహించుచున్నాము.

6) ఉత్తరాయణ పర్వదినములందు విధి విధానముగా పితృర్పణములు నిర్వహించుచున్నాము.

7) శ్రీ శివ పంచాక్షరి మన్త్ర ఉపదేశ కార్యక్రమములు నిర్వహించుట.

8) మహాశివరాత్రి సందర్భమున వరుసగా 15 సంవత్సరము త్రిపురాంతక క్షేత్రములో సంధ్యావందన శిక్షణ మరియు లక్షబిల్వార్చనలు లక్ష కుంకుమార్చనలు జరిపితిమి.

9) శ్రీ గోదావరి పుష్కర ప్రాశస్త్యము గురించిన పుస్తకము 2003 శ్రీ **గూడ వేంకటేశ్వర్లు** గారు ఉదారముగా ఇచ్చిన ద్రవ్యసహాయముతో పురాణ విద్వాన్ శ్రీ స్వయంపాకుల యలమందల కోటేశ్వరశర్మ గారి రచన, సమీకరణతో మాసనతాన ధార్మిక సంఘము వారు ముద్రించి కొన్ని వేల ప్రతులు రాజమండ్రి భద్రాచలము, బాసర అన్నవరము మొదలగు క్షేత్రములలో ఉపన్యాసములు ఇచ్చి ఉచితముగా పంచుట. మరియు 2015 సంవత్సరము గోదావరి పుష్కర ప్రాశ్యస్త్యము శ్రీ స్వయంపాకుల యలమందల కోటేశ్వరశర్మ గారు రచించిగా సంఘంవారు ముద్రించి ఉచితంగా పంచితి దార్మిక ఉపన్యాసములు ఇచిరి

10) శ్రీ సంపూర్ణ రామాయణ కథాగాన కార్యక్రమము నిర్వహించితిమి. శ్రీ రామాయణ రహస్య మహిమలు గురించి అనంతపురము, కర్నూలు, మార్కాపురం, గిద్దలూరు మొదలగు ప్రదేశములలో ఉపన్యాసములు ఇచ్చితిమి. ప్రచారము చేయుచున్నాము.

11) శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య స్వామి వారి జయన్తి ఉత్సవములు గత 18 సంవత్సరముల నుండి జరుపుచున్నాము.

12) దేవీ నవరాత్ర సందర్భమున వివిధ ప్రాంతములలో ధార్మిక ఉపన్యాసములిచ్చుచుంటిమి

13) ప్రతి సంవత్సరము ఉగాది నాడు పంచాంగ శ్రవణ కార్యక్రమములు గత 18 సంవత్సరముల నుండి నిర్వహించుచున్నాము

14) ప్రతి సంవత్సరము శ్రీ వివేకానంద స్వామి వారి జయన్తి జరుపుచున్నాము.

15) 27-08-2004వ సంవత్సరములో యడవల్లి వేంకట శేషయ్య గారి ద్రవ్యముతో కృష్ణానది పుష్కర ప్రాశస్త్యము శ్రీ స్వయంపాకుల యలమందల కోటేశ్వర శర్మ గారు రచించగా మా సంఘము ముద్రించి యుచితముగా పుస్తకములు పంచుతూ - ధార్మిక ఉపన్యాసము లిచ్చితి మి

16) డిశంబరు 2008వ సంవత్సరము 'తుంగభద్ర' నదీ పుష్కర ప్రాశస్త్యము స్వయంపాకుల యలమందల కోటేశ్వర శర్మ రచించగా శ్రీ గూడ వేంకటేశ్వర్లు గారు సంగిన ద్రవ్యముతో ముద్రించియుబతముగా కర్నూలు అలంపురకు హంపి మంత్రాలయము మొదలగు క్షేత్రములతో ధార్మికయుప వ్యాసములిస్తూయుచితముగా పంచితిమి.

17) శ్రీ మన్మథనామ సంవత్సర (జులై 2015) శ్రీ గోదావరి పుష్కరముల సందర్భమున, శ్రీ గోదావరి పుష్కర ప్రాశస్త్యము అను గ్రంథము, శ్రీశ్రీశ్రీ శృంగేరి శారద పీఠాధిపతులు, శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థమహా సన్నిధానం వారు, శ్రీశ్రీశ్రీ సన్నిధానము వారల ఆశీస్సులతో, సనాతనధార్మి సంఘం ఆధ్వర్యములో ముద్రించి ఉచితముగా గోదావరినది తీరప్రాంతములందు ఉచితముగా పుస్తకములు ఇచ్చి, ఉపన్యాసములు ఇచ్చితిమి.

18) శ్రీ దుర్ముఖి నామ సంవత్సరములో 12-08-2016 నుండి 23-08-2016 కృష్ణానది పుష్కరముల సందర్భమున శ్రీకృష్ణానది పుష్కర ప్రాశస్త్యము గురించిన పుస్తకము శ్రీ స్వయంపాకుల యలమందల కోటేశ్వర శర్మ దంపతులు ముద్రించి కృష్ణానదీ పరివాహక ప్రాంత పుణ్యక్షేత్రములలో ఉపన్యాసములిస్తూ భక్తులకు ఉచితముగా పుస్తకములు అందజేసితిరి.

19) శ్రీ హేవిలంబినామ సంవత్సరము 12-09-2017 నుండి 23-09-2017 వరకు వచ్చిన కావేరీ నది పుష్కరముల సందర్భమున కొంతమంది వదాన్యుల ఆర్థిక సహకారముతో సనాతన ధార్మిక సంఘ ఆధ్వర్యములో ముద్రించి, కావేరీనదీ పరివాహక ప్రాంత పుణ్యక్షేత్రములలో శ్రీరంగము దేవాలయముందు ఉపన్నాసములిస్తూ ఉచితముగా పుష్కరయాత్రికులకు పుస్తకములు అందజేసితిమి.

20) శ్రీ విలంబినామ సంవత్సర ఆశ్వీయుజ శుద్ధ తదియ శుక్రవారము నుండి 20-10-2018 నుండి శ్రీ బీమరథి నది పుష్కరప్రాశస్త్యము గురించి ముద్రించి, పండరీపురము, అక్కలcoకోట, గాణగాపురము, మాణిక్యనగర్, తంగెడగిరి (కర్నాటకc), భీమరథి, క్రిష్ణనదుల సంగమ ప్రదేశము (నివృత్తి సంగమం)

# రచయిత కుటుంబపరిచయం



## స్వయంపాకుల యలమందల కోటేశ్వర శర్మ

రచయిత భార్య — ల॥ సౌ॥ **స్వయంపాకుల సులోచన**
(శ్రీ మద్దులపల్లి కృష్ణమూర్తి శాస్త్రి, వరలక్షమ్మ దంపతుల పుత్రిక)

రచయిత తండ్రి — (లేటు) శ్రీ **స్వయంపాకుల వెంకట నారాయణప్ప శాస్త్రి**

రచయిత తల్లి — (లేటు) శ్రీమతి **వెంకటసుబ్బమ్మ**
(అన్నదాత భారతుల వేంకట క్రిష్ణయ్య శాస్త్రి గారి ప్రథమ కుమార్తె)

రచయిత సోదరులు —
1. శ్రీ **స్వయంపాకుల సుబ్రహ్మణ్యము,** ల॥సౌ॥ **మల్లికాంబ**
2. శ్రీ **స్వయంపాకుల శేషావతారము,** ల॥సౌ॥ **కుసుమ కుమారి**
3. శ్రీ **స్వయంపాకుల సత్యనారాయణ,** ల॥సౌ॥ **విజయలక్ష్మీ**

రచయిత మేనల్లుడు —
1. **భారతుల వేంకట శ్రీనివాస శాస్త్రి,** ల॥సౌ॥ **రాజ్యలక్ష్మీ**

రచయిత కుమార్తెలు —
1. **హనుమత్ప్రసాద వేంకట సుబ్బలక్ష్మి,**
(భర్త) శ్రీ **కలువకొలను వేంకట నాగరాజ శర్మ**
2. ల॥సౌ॥ **సువర్చల,** (భర్త) శ్రీ **జిల్లెళ్ళ రఘునాధ శర్మ**

రచయిత కుమారుడు — చి॥ **స్వయంపాకుల భరద్వాజ శర్మ.**
ధర్మపత్ని శ్రీమతి **లక్ష్మి సత్య జ్యోతిర్మయి**

రచయిత పౌత్రుడు — చి॥ **వేంకట నారాయణప్ప సుబ్రహ్మణ్య సాయి శర్మ**

రచయిత దౌహిత్రులు —
1. చిరంజీవులు **వేంకట మోహన కృష్ణమూర్తి శర్మ**
2. **నైధ్రువ శర్మ**
3. **తరుణాదిత్య శర్మ**

# రచయిత పరిచయము



పేరు : శ్రీ స్వయంపాకుల యలమందల కోటేశ్వరశర్మ M.A. (Eng.) B.Ed.

స్వగ్రామము : మారెడ్డివారి పల్లె, వేంకటాచలం పల్లె, అన్నసముద్రము గ్రామములు
దర్శి మండలము. ప్రకాశంజిల్లా (ప్రస్తుత నివాసము ఒంగోలు)

జననము : 06-8-1949

విద్యార్హత : ఎం.ఏ.(ఇంగ్లీషు), బియిడి.

ఉద్యోగము : జ్యేష్ఠ సహాయకులు, నీటిపారుదలశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రచనలు : అనేక వ్యాసములు, అర్ష ధర్మము మాసపత్రికలలో
ప్రచురించడమైనది. శ్రీ శంకర జయంతి పూజా కల్పము,
శ్రీ గోదావరి పుష్కర ప్రాశస్త్యము, శ్రీకృష్ణా పుష్కర ప్రాశస్త్యము,
శ్రీ తుంగభద్రానదీ పుష్కర ప్రాశస్త్యము,
శ్రీ భీమరధి నదీ పుష్కర ప్రాశస్త్యము.

వ్యాసంగము : శ్రీ మహా భారత, శ్రీ రామాయణ శ్రీ భాగవతములను గురించి
ధార్మిక ఉపన్యాసములు, కార్తిక, మాఘ పురాణముల ప్రవచనము
మరియు జ్యోతిష, వాస్తు విషయములను పరిశీలించి
సలహాలిచ్చుట, ఆకాశవాణి కడప, విజయవాడ, మార్కాపురం
రేడియో స్టేషన్‌లలో ప్రసంగములు సల్పుట.
యోగి మరియు చరణ్ టి.వి. లందు భారతము, బాల కాండ
రామాయణం, కార్తిక మాహత్య్మ, దేవీ నవరాత్రులు
సర్వంశక్తిమయమ్ - వినాయకచవితి ప్రాముఖ్యత, శ్రీ కృష్ణాష్టమి
ప్రాశస్త్యము - మహిమాన్వితము మాఘమాసమ్ - అమృత వాణి
మొదలగునవి కార్యక్రమములు ప్రసారం అయినవి.

సంప్రదించవలసిన చిరునామా :

స్వయంపాకుల యలమందల కోటేశ్వర శర్మ, M.A. B.Ed.,
స్వయంపాకులవారి వీధి, కొత్త డొంకవైపు, మంగమూరు రోడ్,
**ఒంగోలు,** ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్. సెల్ : **9676349619**